@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512

# మన వార్త

AP EDITION

ప్రతి అక్షరం... ప్రజల కోసం

విజయవాడ
ఆదివారం 23 ఆగస్టు 2026

సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

## న్యాయసేతు అనేది ఒక వారధి

- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- వేగవంతమైన ఆర్థిక పురోగతికి పటిష్ఠమైన న్యాయ వ్యవస్థలే వెన్నెముక
- ఢిల్లీలో జరిగిన 11వ బ్రిక్స్ ప్లస్ లీగల్ ఫోరంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- అక్కడ న్యాయనామిక్స్, న్యాయ సేతు అనే పదాలను పరిచయం చేసిన ప్రధాన న్యాయమూర్తి



## విమాన ప్రయాణికులకు బిగ్ రిలీఫ్

- ఇకపై 'ఈ-బోర్డింగ్ పాస్' ఉంటే చాలు!
- ఎయిర్‌పోర్టుల వద్ద బోర్డింగ్ పాస్‌పై కేంద్రం కీలక నిర్ణయం
- అంతర్జాతీయ విమాన ప్రయాణికులు ఇకపై ఫిజికల్ బోర్డింగ్ పాస్‌ను తీసుకురావాల్సిన అవసరం లేదని వెల్లడి





## వందేమాతరంపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

- కాంగ్రెస్ నిర్ణయాన్ని ఖండిస్తూ బీజేపీ తీర్మానం
- జాతీయ గేయం చరిత్ర, వారసత్వంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తామని పార్టీ వెల్లడి
- వందేమాతరం రెండు చరణాలే పాడుతామంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనను ఖండిస్తూ మరో తీర్మానానికి పార్టీ ఆమోదం



## ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తాం

- వెలిగొండ నిర్వాసితుల మూడో విడతగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్ల పరిహారం చెల్లింపు
- 3 దశాబ్దాల కల నెరవేరుతున్నందుకు నిర్వాసితులు హర్షం

**అమరావతి**

ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా వెలిగొండ టన్నెళ్ల నుంచి 10.5 టీఎంసీల కృష్ణా జలాలను నల్లమల సాగర్‌కు విడుదల చేస్తారని చెప్పారు. వెలిగొండ నిర్వాసితులకు మూడో విడతలో భాగంగా 2,027 కుటుంబాలకు రూ.250 కోట్ల పరిహారాన్ని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అందజేశారు. అనంతరం మంత్రి నిమ్మల మీడియాతో మాట్లాడారు. వెలిగొండ అన్ని పనులు పూర్తి చేసి - మిగతా3లో

# స్వచ్ఛత మనందరి బాధ్యత

- త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తెస్తాం: సీఎం చంద్రబాబు
- అనకాపల్లి జిల్లాలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు
- అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదు స్వచ్ఛమైన ప్రాంతాలన్న ముఖ్యమంత్రి
- స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు



**అమరావతి**

విశాఖకు మించి అనకాపల్లికి పెట్టుబడులు వస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. స్టీల్ సిటీ నిర్మాణం కాబోతుందని, భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా అనకాపల్లి మారబోతుందన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం ఎ.కోడూరులో పర్యటించిన సీఎం ప్రజావేదికలో మాట్లాడారు. ప్రతి గ్రామం జీరో వేస్ట్ పంచాయతీగా తయారు కావాలన్నారు. గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో రాష్ట్రమంతా చెత్తమయం చేశారని ప్రస్తుతం ఆ చెత్తను తొలగించే పనులు ఊపందుకున్నాయన్నారు. చెత్త నుంచి కంపోస్ట్, కరెంట్, గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. - మిగతా3లో



## న్యాయమూర్తులు దేవుళ్లు కాదు

- ప్రతి తీర్పు సరైనదిగా ఉండకపోవచ్చు
- జస్టిస్ సంజయ్ కరోల్
- వీడ్కోలు ప్రసంగంలో జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు
- న్యాయమూర్తులు దేవుళ్లు కాదన్న జస్టిస్ సంజయ్
- చట్టాన్ని మాత్రమే కాదని, న్యాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలన్న జస్టిస్ కరోల్

## 'ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'

- పండగ ముందు ప్రజలపై భారం'
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఫైర్
- చక్కెర ధరలను పెంపుపై ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్
- పండుగల సీజన్‌కు ముందే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపణ



## సమాజంలో సమూల మార్పులు విద్యతోనే సాధ్యం

- ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్
- మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలని సూచన
- ప్రతీ ఉపాధ్యాయుడు ఏఐపై అవగాహన పెంచుకోవాలని వ్యాఖ్య



**అమరావతి**

సమాజంలో మనం కోరుకున్న సమూల మార్పులు ఒక్క విద్యతోనే సాధ్యమవుతాయని విద్యాశాఖ మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అందుకే తాను కీలకమైన విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించానని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా పద్ధతులను మార్చుకోవాలన్నారు. విజయనగరం జిల్లా దాసన్నపేటలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలను లోకేశ్? వివరించారు. ప్రతీ ఉపాధ్యాయుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్? పరిజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలన్నారు. తాను కూడా విద్యాశాఖ సమర్థ నిర్వహణకు ఏఐపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుంటున్నట్లు తెలిపారు. - మిగతా3లో




# లోకల్ పోల్స్ కోసం జనసేన ప్లాన్

- స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు
- 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదు
- ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం
- ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపు

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీ నాయకత్వానికి, ఎమ్మెల్యేలకు అత్యంత స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో పాల్గొన్న ఆయన, స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైన వ్యూహం కేవలం ఆ ఎన్నికలకే వర్తిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం అదే ఫార్ములా ఉండబోదని తేల్చిచెప్పారు. ప్రాంతాలవారీ రాజకీయ, సామాజిక సమీకరణాల ఆధారంగా జనసేన వ్యూహం స్వతంత్రంగా, ప్రభావశీలంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఐదేళ్ల పాటు పార్టీ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా రాబోయే స్థానిక ఎన్నికల్లో అడుగులు వేయాలని పవన్ పిలుపునిచ్చారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అరాచకాలను ఎదిరించి జనసేన కార్యకర్తలు ధైర్యంగా నిలబడ్డ విషయాన్ని, అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి చారిత్రాత్మక విజయానికి క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు చేసిన అసమాన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ కోసం నిలబడిన ప్రతి కార్యకర్త రాజకీయ బలోపేతమే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేనకు మెరుగైన అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.స్థానిక ఎన్నికల విధివిధానాల రూపకల్పన కోసం 9 నుంచి 11 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు అధినేత ప్రకటించారు. నియోజకవర్గాల వారీగా క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, జనసేన పోటీ చేయడానికి తగిన - మిగతా3లో

# న్యాయసేతు అనేది ఒక వారధి

స్థిరమైన ఆర్థిక వృద్ధి కేవలం భౌగోళిక లేదా ముడి సహజ వనరులపై మాత్రమే కాకుండా సంస్థాగత స్థిరత్వం, విశ్వాసం, సామర్థ్యంపై ఎక్కువగా ఆధారపడి ఉంటుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. బ్రిక్స్ ప్లస్ దేశాలు మానవాళిలో 40శాతానికి పైగా, ప్రపంచ పీపీపీ ఉత్పత్తిలో దాదాపు 40శాతం వాటాను కలిగి ఉన్నాయని చెప్పారు. వేగవంతమైన ఆర్థిక పురోగతికి పటిష్ఠమైన న్యాయ వ్యవస్థలే వెన్నెముక అని పేర్కొన్నారు. ఈ క్రమంలో చట్టబద్ధమైన పాలనకు సంబంధించిన 'న్యాయనామిక్స్', 'న్యాయసేతు' అనే పదాలను పరిచయం చేశారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శనివారం దిల్లీలో జరిగిన 11వ బ్రిక్స్ ప్లస్ లీగల్ ఫోరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 'న్యాయ సేతు' (న్యాయ వారధి), 'న్యాయఆర్థిక శాస్త్రం' (న్యాయనామిక్స్) అనే కాన్సెప్ట్‌లను పరిచయం చేశారు. బ్రిక్స్ ప్లస్ దేశాలలో చట్టపరమైన, ఆర్థిక శక్తిని ఏకీకృతం చేసేందుకు 'న్యాయనామిక్స్', 'న్యాయ సేతు' దార్శనికత గురించి వివరించారు. 'బహుధ్రువ ప్రపంచంలో చట్టబద్ధ పాలన' అనే అంశంపై జరిగిన ప్రారంభ ప్లీనరీలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "చట్టబద్ధమైన పాలన గురించి నేను ఒక పదాన్ని ఉదహరిస్తున్నాను. అదే న్యాయనమిక్స్. మరింత సరళంగా చెప్పాలంటే న్యాయ ఆర్థిక శాస్త్రం. ఈ న్యాయనామిక్స్ బ్రిక్స్ ప్లస్ దేశాలన్నింటికీ వర్తిస్తుంది. కేసులను డిజిటలైజ్ చేయడంలో భారతదేశానికి ఉన్న అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, న్యాయశాస్త్రానికి సంబంధించిన ఒక ఉమ్మడి భాండాగారాన్ని ఏర్పాటు చేయాలి. తద్వారా బ్రిక్స్ ప్లస్ దేశాల అధికార పరిధిలో



వెలువడిన తీర్పు, అదే విధమైన చట్టపరమైన ప్రశ్నలతో వ్యవహరించే ఇతర ప్రాంతాలలోని న్యాయస్థానాలకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. తద్వారా దిల్లీ, బ్రసీలియాలో రాసిన తీర్పు అదే ప్రశ్నను ఎదుర్కొంటున్న మరోచోట ఉన్న ధర్మాసనానికి తెలియజేయడానికి సంవత్సరాల తరబడి వేచి ఉండాల్సిన అవసరం లేదు. 'న్యాయ సేతు' అనేది 11 న్యాయ సంప్రదాయాలను అనుసంధానించే ఒక వారధి."

**'బ్రిక్స్ పరస్పర సహకారం కోసం మరింత విస్తృతమైన వేదికగా ఎదిగింది'**

బ్రిక్స్ దేశాల మధ్య బలమైన న్యాయ సహకారం అవసరాన్ని బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు ఎస్.ఎస్. నాగానంద్ కూడా నొక్కి చెప్పారు. బ్రిక్స్ ఏర్పడినప్పుడు దాని ప్రధాన దృష్టి సభ్య దేశాల మధ్య ఆర్థిక, ద్రవ్య సహకారాన్ని బలోపేతం చేయడంపైనే ఉందని పేర్కొన్నారు. సంవత్సరాలుగా బ్రిక్స్ పరస్పర సహకారం, భాగస్వామ్యం కోసం మరింత విస్తృతమైన వేదికగా ఎదిగిందని గుర్తు చేసుకున్నారు. దీంతో ఆర్థిక సంబంధాలతో పాటు చట్టపరమైన సంబంధాలు కూడా అనివార్యంగా బలపడతాయని తెలిపారు. "బ్రిక్స్ న్యాయ వేదికను స్థాపించడం, అభివృద్ధి చేయడం చాలా అవసరం. ఇలా చేస్తే సమస్యలను సమష్టిగా పరిశీలించడానికి, ఒకరి న్యాయ వ్యవస్థలను మరొకరు అర్థం చేసుకోవడానికి, ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకోవడానికి, అలాగే మన దేశాల మధ్య ఉన్న వివాదాలకు పరిష్కారాన్ని ఎలా సరళంగా, మరింత ప్రభావవంతంగా కనుక్కోవచ్చో అన్వేషించడానికి ఒక అద్భుతమైన అవకాశం లభిస్తుంది. ఈ మారుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని దిల్లీలో ఒక బ్రిక్స్ మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చొరవ తీసుకుంది."

**భారత్ అధ్యక్షతన బ్రిక్స్ సదస్సు**

2012, 2016, 2021లలో భారత్ బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించింది. 2026లో నాలుగోసారి ఈ శిఖరాగ్ర సదస్సుకు అధ్యక్షత వహించనుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ న్యాయ ప్రముఖుల నుంచి ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. 'స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం' అనే ఇతివృత్తంతో ఇండియా బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించనుంది. కాగా, బ్రిక్స్ కూటమిలో 2024లో ఇరాన్‌తోపాటు ఈజిప్టు, ఇథియోపియా, యూఏఈ దేశాలు చేరాయి. 2025లో ఇండోనేసియా కూడా బ్రిక్స్ కూటమిలో భాగమైంది. దీంతో ప్రస్తుతం పూర్తిస్థాయి బ్రిక్స్ సభ్యదేశాల సంఖ్య 11కు చేరుకుంది.

# విమాన ప్రయాణికులకు బిగ్ రిలీఫ్

సెప్టెంబర్ 1 నుంచి భారత విమానాశ్రయాల నుంచి బయలుదేరే అంతర్జాతీయ ప్రయాణికులు తమ బోర్డింగ్ పాస్‌లపై ఇమ్మిగ్రేషన్ అధికారులతో భౌతికంగా స్టాంప్ వేయించుకోవాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. స్టాంపింగ్‌కు బదులుగా విదేశాలకు ప్రయాణించే ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ కోసం తమ స్మార్ట్‌ఫోన్‌లోని ఈ-బోర్డింగ్ పాస్‌ను చూపించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అయితే ప్రయాణికులు ఫిజికల్ బోర్డింగ్ పాస్‌లను తీసుకురావొచ్చని, కానీ ఇమ్మిగ్రేషన్ అధికారులు వాటిపై స్టాంప్ వేయరని పేర్కొంది. ఈ మేరకు సంబంధిత అధికారులు వెల్లడించారు.

**ప్రయాణికుల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని!**

ఫిజికల్ బోర్డింగ్ పాస్‌లు సమర్పించే విషయంలో ప్రయాణికులకు అసౌకర్యం కలుగుతోందని, ఒక్కోసారి స్టాంపింగ్ తప్పిదాల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ తెలియజేయడంతో కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలలో భౌతిక బోర్డింగ్ పాస్‌ల తప్పనిసరి అవసరాన్ని, ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద బోర్డింగ్ పాస్‌లపై స్టాంపింగ్‌ను తొలగించాలని కేంద్రం తాజాగా నిర్ణయించిందని పేర్కొన్నారు. ప్రయాణికుల తనిఖీ సమయంలో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) కూడా బోర్డింగ్ పాస్‌లపై స్టాంపులు వేయదని స్పష్టం చేశారు. వాటిని కేవలం ఇమిగ్రేషన్ అధికారుల క్లియరెన్స్ కోసం మాత్రమే చూపించాల్సి ఉంటుందని వెల్లడించారు. భారత పాస్‌పోర్ట్ ఉన్న పౌరులకు కూడా బోర్డింగ్ పాస్‌లపై స్టాంపింగ్ తొలగింపు విషయంలో పైలట్ ప్రాజెక్ట్ చేపట్టినట్లు వివరించారు.

**కేంద్ర సర్కార్ కొత్త రూల్స్ ప్రకారం**

భారత్ నుంచి బయలుదేరే ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ సమయంలో తమ స్మార్ట్‌ఫోన్‌లో ఉన్న ఈ-బోర్డింగ్ పాస్‌లను చూపించవచ్చు. అలా అని ఫిజికల్ బోర్డింగ్ పాస్‌లను కలిగి ఉన్న ప్రయాణికులకు బోర్డింగ్ క్లియరెన్స్‌ను ఇస్తారు. అయితే సెప్టెంబర్ 1 నుంచి ఇమ్మిగ్రేషన్ అధికారులు ఫిజికల్ బోర్డింగ్ పాస్‌లపై స్టాంపులు వేయరు. కాగా, సీఐఎస్ఎఫ్ కొన్నేళ్ల క్రితమే దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల బోర్డింగ్ పాస్‌లపై స్టాంపులు వేయడాన్ని ఆపేసింది.



**మరో కీలక చర్యకు సిద్ధమవుతోందా?**

అలాగే అంతర్జాతీయ ప్రయాణికులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ మరో కీలక చర్యకు రెడీ అవుతోంది. భారతీయ పాస్‌పోర్ట్ కలిగిన ప్రయాణికుల రాకపోకల సమయంలో పాస్‌పోర్ట్‌లపై స్టాంపింగ్ వేసే విధానాన్ని కూడా పూర్తిగా తొలగించేందుకు సిద్ధమవుతోంది. దీనికి సంబంధించి త్వరలోనే ఒక పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి, ఆ తర్వాత దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో అమలు చేయనుంది.

**పాస్‌పోర్టు ఫీజుల పెంపు**

కాగా, పాస్‌పోర్ట్ ఫీజులను కేంద్ర ప్రభుత్వం ఇటీవల సవరించింది. 36 పేజీలతో కూడిన పాస్‌పోర్ట్ రుసుమును రూ.1500 నుంచి రూ.2,500 పెంపు చేసింది. తత్కాల్ ఫీజును రూ.3,500 నుంచి రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 60 పేజీల పాస్‌పోర్ట్‌కు ప్రస్తుతం రూ.2వేల ఫీజు కాగా, ఇక నుంచి రూ.3500 వసూలు చేయనుంది. అదే తత్కాల్ ఫీజును రూ.6వేలుగా నిర్ణయించింది. 18 ఏళ్ల కన్నా తక్కువ వయసున్న దరఖాస్తుదారులకు కొత్త పాస్‌పోర్ట్ రుసుము ప్రస్తుతం రూ.1000 ఉండగా, అది రూ.1750కి పెరిగింది. దాదాపు 14 ఏళ్ల తర్వాత పాస్‌పోర్ట్ ఫీజులు పెరిగాయి.

**ఇండియా పాస్‌పోర్ట్ ప్రయాణ పత్రం మాత్రమే : కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం**

భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా ప్రయాణ పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి తుది ఆధారం కాదని కేంద్ర విదేశాంగ శాఖ ఇటీవలే స్పష్టం చేసింది. గత 12 ఏళ్లలో పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ఎప్పుడూ ప్రకటించలేదని పేర్కొంది. దీనికి ఆధారంగా పాస్‌పోర్ట్ చట్టం-1967లోని సెక్షన్-20ను ప్రస్తావించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే భారత పౌరుడు కాని వ్యక్తికీ కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ లేదా ప్రయాణ పత్రాన్ని జారీ చేయవచ్చని ఆ సెక్షన్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపింది. ఈ నిర్ణయంపై అప్పట్లో మోదీ ప్రభుత్వంపై విపక్షాలు భగ్గుమన్నాయి.

# వందేమాతరంపై దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

వందేమాతరం విషయంలో కాంగ్రెస్ "బుజ్జగింపు రాజకీయాలకు" పాల్పడుతోందని బీజేపీ శనివారం ఆరోపించింది. రాజ్యాంగం, పార్లమెంట్ చేసిన చట్టాల కంటే ఏ పార్టీ లేదా వ్యక్తి గొప్పవారు కాదని స్పష్టం చేసింది. వందేమాతరం గేయంలోని కేవలం రెండు చరణాలను మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ బీజేపీ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. రాజకీయ ప్రయోజనాల కోసం లేదా బుజ్జగింపుల కోసం జాతీయ గేయం గౌరవం విషయంలో ఎలాంటి రాజీని అంగీకరించబోమని స్పష్టం చేసింది. దిల్లీలో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్ అధ్యక్షతన జరిగిన పార్టీ నూతన పదాధికారుల సమావేశంలో ఈ మేరకు తీర్మానం ఆమోదించారు. వందేమాతరం ఘనమైన వారసత్వాన్ని దేశం నలుమూలలా వ్యాప్తి చేయడానికి ఒక భారీ ప్రచారాన్ని ప్రారంభిస్తామని బీజేపీ పేర్కొంది.

ఈ తీర్మానానికి సంబంధించిన వివరాలను నితిన్ నబీన్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. వందేమాతరాన్ని "స్వచ్ఛమైన జాతీయ భావానికి, సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదంగా అభివర్ణించిన మహాత్మా గాంధీ ప్రకటనను పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఆరు చరణాలతో కూడిన సంపూర్ణ జాతీయ గేయాన్ని, వందేమాతరంతో ముడిపడిన దేశ స్వాతంత్ర్య పోరాట జ్ఞాపకాలను యువత అర్థం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామని నబీన్ వివరించారు.

"2026 ఆగస్టు 22న వందేమాతరం పట్ల గౌరవం, దాని చారిత్రక వారసత్వ పరిరక్షణకు సంబంధించి ఒక ముఖ్యమైన తీర్మానాన్ని భారతీయ జనతా పార్టీ ఆమోదించింది. కాంగ్రెస్ కార్యక్రమాల్లో వందేమాతరం గీతాన్ని మొదటి రెండు చరణాలకే పరిమితం చేస్తూ 1937లో తీసుకున్న నిర్ణయాన్ని పునరుద్ధాటిస్తూ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆగస్టు 19, 2026న తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. రాజకీయ ప్రయోజనాలు లేదా బుజ్జగింపుల కోసం వందేమాతరం గౌరవం, వారసత్వం విషయంలో ఎటువంటి రాజీని అంగీకరించబోము. వందేమాతరం సంపూర్ణ గేయ గౌరవం, హుందాతనం, వారసత్వం, జాతీయ స్ఫూర్తిని బీజేపీ కాపాడుతుంది. అలాగే, వందేమాతరాన్ని అత్యంత స్వచ్ఛమైన జాతీయ భావనతో ముడిపడి ఉన్న "సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదం"గా అభివర్ణిస్తూ మహాత్మా గాంధీ చేసిన వ్యాఖ్యలను కూడా బీజేపీ ప్రజల్లోకి తీసుకెళ్తుంది. వందేమాతరం చరిత్ర, అర్థం, జాతీయ ప్రాముఖ్యత, వారసత్వాన్ని భారతదేశంలోని ప్రతి మూలకు చేరవేసేందుకు బీజేపీ ఒక ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. అంతేకాకుండా, వందేమాతరం ఆలపించడంపై ఆంక్షలు విధించిన చారిత్రక, రాజకీయ పరిస్థితులను అంటే ముస్లిం లీగ్ అభ్యంతరాలు, తదనంతరం పెరిగిన మతపరమైన, వేర్పాటువాద డిమాండ్ల రాజకీయాలను ప్రజలకు వివరించాలని పార్టీ నిర్ణయించింది. 1947లో భారతదేశ స్వాతంత్ర్య విజయ నినాదం 'వందేమాతరం'.



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో 2047 నాటి 'అభివృద్ధి చెందిన భారతదేశం' (వికసిత్ భారత్) గొప్ప ప్రకటనకు కూడా 'వందేమాతరం' నినాదమే కానుంది."

కాంగ్రెస్ పార్టీ లేదా దాని వర్కింగ్ కమిటీ గానీ తమను తాము పార్లమెంట్ కంటే గొప్పగా భావించకూడదని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి, ఎంపీ సంబిత్ పాత్ర అన్నారు. "ఈ రోజు నేను దేశాన్ని అడగదలుచుకున్నాను. పార్లమెంట్ గొప్పదా లేక జఔజ గొప్పదా? దేశం పార్లమెంట్‌లో తీసుకున్న నిర్ణయాల ఆధారంగా నడుస్తుందా లేక జఔజ ఆమోదించిన నిర్ణయాలు, తీర్మానాల ఆధారంగా నడుస్తుందా? ఏ కుటుంబం, ఏ రాజకీయ పార్టీ, ఏ వ్యక్తి కూడా దేశ చట్టం, దేశ రాజ్యాంగం, పార్లమెంట్ చేసిన చట్టాల కంటే తాము గొప్పవారమని భావించకూడదు. జఔజ తన కార్యాలయంలో కూర్చుని, తమను తాము పార్లమెంట్ కంటే గొప్పగా భావించకూడదు. పార్లమెంట్ ప్రజాస్వామ్యానికి అత్యున్నత దేవాలయం. పార్లమెంట్‌లో తీసుకున్న నిర్ణయమే దేశ నిర్ణయం. వందేమాతరం దేశ గేయం. అది దేశ మంత్రం. హిందువులు, ముస్లింల మధ్య విభజన సృష్టించడానికి ఇది ఒక సాధనం కాదు. కాంగ్రెస్ విభజన బీజాలు నాటడానికి ప్రయత్నిస్తోంది. దీన్ని మేము జరగనివ్వము." అని సంబిత్ పాత్ర అన్నారు.

## న్యాయమూర్తులు దేవుళ్లు కాదు

'న్యాయమూర్తులు దేవుళ్లు కాదు. ప్రతి తీర్పునూ కచ్చితంగా సరైనదిగా ఇవ్వలేం' అని సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ అన్నారు. న్యాయవ్యవస్థలో వినయం, బాధ్యత, మానవీయ కోణం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. శనివారం సుప్రీంకోర్టులో తన చివరి పని రోజున ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా భావోద్వేగంతో కీలక వ్యాఖ్యలు చేశారు. 'రాజ్యాంగం, న్యాయమూర్తులు కేవలం చట్టాన్ని సరిగ్గా వర్తింపజేయాలని మాత్రమే కోరడం లేదు. చట్టాన్ని న్యాయబద్ధంగా అమలు చేయడం కూడా అంతే ముఖ్యం. కోర్టుకు వచ్చే ప్రతి వ్యక్తిని కేవలం పిటిషనర్‌గా కాకుండా ఒక మనిషిగా చూడాల్సిన అవసరం ఉంది. ఒక పిటిషన్ కేసుకు సంబంధించిన వాస్తవాలను మాత్రమే చెబుతుంది. కానీ కోర్టును ఆశ్రయించిన వ్యక్తి ఇప్పటికే ఏం కోల్పోయాడు? తనకు కోర్టు నుంచి ఏం ఆశిస్తున్నాడు? వంటి విషయాలను అది చెప్పదు. అందుకే న్యాయమూర్తికి వినయం అవసరం' అని జస్టిస్ కరోల్ తెలిపారు.

**'కోర్టులో మాటలే కాదు, మౌనం కూడా ముఖ్యం'**

దాదాపు నాలుగు దశాబ్దాల తన న్యాయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నారు జస్టిస్ కరోల్. సుమారు 40 ఏళ్లపాటు కోర్టు గదుల్లో గడిపినట్లు తెలిపారు. తొలుత న్యాయవాదిగా, ఆ తర్వాత 19 ఏళ్లపాటు న్యాయమూర్తిగా సేవలందించానని చెప్పారు. కోర్టులో వినిపించే వాదనలతో పాటు మౌనంలో దాగి ఉన్న మాటలను కూడా న్యాయమూర్తులు అర్థం చేసుకోవాలని అన్నారు. న్యాయ ప్రక్రియలో న్యాయవాదులు చేసే వాదనలే కాకుండా, మాటల మధ్యలో బాధితులు కోరుకునేది ఏమిటో గుర్తించడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. 1996లో తొలిసారి సుప్రీంకోర్టు మొదటి నంబర్ కోర్టులోకి వెళ్లిన గుర్తు చేస్తూ, అప్పట్లో న్యాయమూర్తుల బెంచ్ దాదాపు ఆరు అడుగుల ఎత్తులో ఉన్నట్లు తనకు అనిపించిందన్నారు. కింద నుంచి చూస్తే ఆ ఎత్తు అధికారానికి ప్రతీకగా కనిపించవచ్చని, కానీ న్యాయమూర్తిగా ఆ స్థానంలో కూర్చున్నప్పుడు అది గౌరవం, నిజాయితీతో కూడిన బాధ్యతకు ప్రతీక అని అర్థమైందన్నారు.

**సాధారణ పౌరుడి విశ్వాసమే సుప్రీంకోర్టు బలం**

సుప్రీంకోర్టు గొప్పతనం కేవలం కీలకమైన కేసుల్లో వెలువడే తీర్పుల్లో లేదని జస్టిస్ కరోల్ అన్నారు. న్యాయం జరుగుతుందనే నమ్మకంతో కోర్టు గడప తొక్కే సాధారణ పౌరుడి విశ్వాసమే దాని అసలైన బలమని పేర్కొన్నారు. అయితే న్యాయం చాలా దూరంగా ఉందని, ఖరీదైనదని లేదా భయపెట్టేదిగా భావించి కోర్టుల గడప తొక్కలేని వారిని కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చట్టం, న్యాయ ప్రక్రియ, రాజ్యాంగబద్ధత వంటి భావనలను అర్థం చేసుకోవడానికి ధర్మం అనే భావనను ఉదాహరణగా తీసుకోవచ్చని జస్టిస్ కరోల్ అన్నారు. ఇక్కడ ధర్మం అంటే ఆచారం కాదని, విధి, బాధ్యత అని వివరించారు. కోర్టు ముందు నిలబడే వ్యక్తి ఎంత చిన్నవాడైనా, ఎంత దుర్భర పరిస్థితుల్లో ఉన్నా అతడి మాటను న్యాయమూర్తి వినాలని చెప్పారు. న్యాయం పట్ల నిబద్ధతతో వ్యవహరించడమే న్యాయమూర్తి ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు.

**'ప్రతి ఒక్కరూ తమ నిర్ణయాలకు న్యాయమూర్తులే'**

న్యాయవ్యవస్థలోని బాధ్యతలు కేవలం కోర్టు గదులకే పరిమితం కావని జస్టిస్ కరోల్ అన్నారు. ప్రతి వ్యక్తి తన నిర్ణయాలు, ప్రవర్తన, అధికార వినియోగంపై తానే న్యాయమూర్తిగా వ్యవహరించాల్సి ఉంటుందని సూచించారు. 'న్యాయమూర్తి వస్త్రాలు ధరించే ముందు కూడా న్యాయమూర్తే. వాటిని తొలగించిన తర్వాత కూడా న్యాయమూర్తే' అని ఆయన వ్యాఖ్యానించారు. భారత్?కు కేవలం ఒక రాజ్యాంగం ఉండటమే కాదు, దానిని మన జీవితాల్లో ఆచరించాల్సిన అవసరం ఉందని జస్టిస్ కరోల్ అన్నారు. రాజ్యాంగం గొప్పతనం పెద్ద పెద్ద కేసుల్లోనే పరీక్షకు గురికాదని, సాధారణ పౌర జీవితంలోని ప్రతి చర్యలోనూ అది ప్రతిబింబించాలని పేర్కొన్నారు.

## 'ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'




దేశీయ మార్కెట్లో చక్కెర ధరల పెరుగుదల, కొరత నేపథ్యంలో కేంద్రం తీరుపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. మోదీ ప్రభుత్వం విధానాల వల్ల పండుగల సీజన్‌కు ముందే సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతుందని ఆరోపించింది. 'మోదీ ప్రభుత్వ విధానాల్లోని చేదు, చక్కెరలోని మాధుర్యానికి పాకింది' అని కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ఆయన శనివారం చేసిన ఎక్స్‌లో ఒక పోస్టు పలు ప్రశ్నలు సంధించారు. "మోదీ ప్రభుత్వానికి నేను సూటిగా మూడు ప్రశ్నలు అడుగుతున్నా. ప్రపంచంలోనే అతిపెద్ద చక్కెర ఉత్పత్తిదారు, ఎగుమతిదారు అయిన భారతదేశంలో, చక్కెర నిల్వలు గత 9 ఏళ్లలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి ఎందుకు పడిపోయాయి? ఎగుమతులను నిలిపివేసి, 10 లక్షల టన్నుల చక్కెరను సుంకం లేకుండా దిగుమతి చేసుకునే స్థాయికి మనం ఎలా చేరుకున్నాం?. ఇక రెండోది, మూడు నెలల్లో చక్కెర ధర దాదాపు 40 శాతం పెరిగింది. పండుగలకు ముందు ప్రజలపై ఇంత భారం మోపుతున్న ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యులు? మూడోది, దేశంలో చక్కెర కొరత ఉన్నప్పుడు, ప్రభుత్వం విదేశాల నుంచి చక్కెరను దిగుమతి చేసుకుంటున్నప్పుడు, జు20 కోసం ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి చెరకు, ధాన్యాన్ని మళ్లించే విధానాన్ని ఎందుకు సమీక్షించడం లేదు? ఇది ఎలాంటి 'ఆత్మనిర్భర్ భారత్'?"

**'ధరలు పెరగడానికి ఇథనాల్ కారణం కాదు'**

కాగా, దేశంలో చక్కెర ధరలు పెరగడానికి ఇథనాల్ కారణమని వస్తున్న ఆరోపణలను వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఖండించింది. జులై 20న కిలోకు రూ. 48గా ఉన్న చక్కెర ధరలు ఆగస్టు 20 నాటికి కిలోకు రూ. 55కి పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయని, ఇథనాల్ మళ్లింపు కాదని స్పష్టం చేసింది. ఇథనాల్ కోసం మళ్లించిన చక్కెర వాటా 2022-23లో సుమారు 12 శాతం నుంచి 2025-26 నాటికి సుమారు 9 శాతానికి తగ్గిందని తెలిపింది. అదే సమయంలో దేశంలోని మొత్తం ఇథనాల్ ఉత్పత్తిలో దాదాపు ముప్పావు వంతు ధాన్యాల నుంచి, ముఖ్యంగా మొక్కజొన్న నుంచి వస్తోందని వివరించింది. ఊహించిన దానికంటే తక్కువ దేశీయ ఉత్పత్తి, పండుగ సీజన్‌కు ముందు పెరిగిన డిమాండ్, వాతావరణ సంబంధిత కారణాల వల్ల ధరలు పెరిగాయని ప్రభుత్వం పేర్కొంది. అదే సమయంలో దేశీయ వినియోగానికి సరిపడా చక్కెర నిల్వలు అందుబాటులో ఉన్నా, కృత్రిమ కొరత సృష్టిస్తూ మిల్లర్లు, వ్యాపారులు ధరలను అడ్డగోలుగా పెంచారని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిల్వదారులు, బ్లాక్ మార్కెటర్లు, స్పెక్యులేటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్కెట్‌లో చక్కెర కొరతను నివారించేందుకు కేంద్రం ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. చక్కెర సరఫరా పెంచడం, కృత్రిమ కొరతను నివారించడం, ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేసేందుకు వీలుగా నిల్వలపై ఆంక్షలు విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నెలకు 10 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ విక్రయించే, వినియోగించే పెద్ద వ్యాపారులు, పరిశ్రమలు తమ వద్ద 15 రోజులకు సరిపడా నిల్వలనే ఉంచుకోవాలని ఆదేశించింది. మిఠాయిలు, ఇతర పదార్థాలు, శీతల పానీయాల తయారీదారులు, ఆహారశుద్ధి యూనిట్లు, అమ్మకం దారులు, ఇతర సంస్థాగత కొనుగోలుదారులపై ఈ ఆంక్షలు విధించింది. నవంబరు 30 వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని కేంద్రం తెలిపింది. చక్కెర కొరత రాకుండా ముడి పంచదారను 10 లక్షల టన్నుల మేర అక్టోబరు 31 లోపు దిగుమతి చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. గతేడాది ఇదే సమయంలో టన్ను 3 వేల 900 రూపాయులగా ఉన్న పంచదార ధర ఇప్పుడు 5,400 - 5,500 స్థాయికి చేరిన నేపథ్యంలో కేంద్రం ఈ చర్యలు తీసుకుంది. దాదాపు పదేళ్ల తర్వాత విదేశాల నుంచి చక్కెర దిగుమతులకు కేంద్రం అవకాశం కల్పించడం గమనార్హం.

# అసెంబ్లీ బహిష్కరణ

# మైలేజ్.. డ్యామేజా...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న తాజా నిర్ణయం మరోసారి చర్చకు దారితీసింది. రాష్ట్ర అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు పార్టీ ఎమ్మెల్యేలు హాజరు కాకూడదని నిర్ణయించడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల తర్వాత సభలో తమకు దక్కాల్సిన ప్రతిపక్ష హోదా విషయంలో న్యాయం జరగలేదన్నది వైసీపీ ప్రధాన వాదనగా ఉంది. ఈ అంశాన్నే కేంద్రంగా చేసుకుని అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని పార్టీ నిర్ణయించింది. 2024 ఎన్నికల్లో వైసీపీకి 11 అసెంబ్లీ స్థానాలు మాత్రమే దక్కాయి. కూటమి పార్టీలైన తెలుగుదేశం పార్టీ , జనసేన , బీజేపీ కలిసి భారీ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. దీంతో శాసనసభలో వైసీపీ సంఖ్యాబలం గణనీయంగా తగ్గిపోయింది. ఎన్నికల ఫలితాల తర్వాత నుంచే ప్రతిపక్ష హోదా అంశం ఆ పార్టీ రాజకీయ చర్చలో కీలకంగా మారింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సభలో తమ పార్టీకి తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని పలుమార్లు ఆరోపించారు. మరోవైపు ప్రభుత్వం, కూటమి నేతలు మాత్రం ప్రతిపక్ష హోదాకు సంబంధించిన నిబంధనలు, సభలో పార్టీ బలాన్ని ప్రస్తావిస్తూ వైసీపీ వాదనను అంగీకరించడం లేదు. దీంతో రెండు వైపులా రాజకీయ విమర్శలు కొనసాగుతున్నాయి. అయితే అసెంబ్లీకి వెళ్లకుండా ఉండటం వల్ల వైసీపీకి రాజకీయంగా ఎంత మేరకు ప్రయోజనం కలుగుతుందన్నది ఇప్పుడు అసలు ప్రశ్నగా మారింది. ప్రజల సమస్యలను నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాసనసభ ఒక ముఖ్యమైన వేదిక. నిరుద్యోగం, రైతుల సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ధరల పెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాలు వంటి అంశాలపై అధికార పక్షాన్ని ప్రశ్నించే అవకాశం ప్రతిపక్ష సభ్యులకు ఉంటుంది. అలాంటి అవకాశాన్ని స్వయంగా వదులుకోవడం వల్ల పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. మరోవైపు వైసీపీ తన రాజకీయ పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తోంది. అసెంబ్లీకి గైర్హాజరైనప్పటికీ పార్టీ నాయకులు, కార్యకర్తల ద్వారా ప్రభుత్వ నిర్ణయాలను విమర్శించడం, ప్రజా సమస్యలను ప్రస్తావించడం కొనసాగించవచ్చు. సోషల్ మీడియా, బహిరంగ కార్యక్రమాలు, పార్టీ సమావేశాలను ఇందుకు ఉపయోగించుకునే అవకాశం ఉంది శాసనమండలిలో మాత్రం వైసీపీకి కొంత బలం ఉండటంతో అక్కడి వేదికను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఒకవైపు అసెంబ్లీకి దూరంగా ఉంటూ, మరోవైపు మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయడం అనే ద్వంద్వ వ్యూహం ఆసక్తిని కలిగిస్తోంది. ఇక వరుసగా సభకు గైర్హాజరైతే సభ్యుల హాజరుకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనలు కూడా ప్రస్తావనకు వస్తున్నాయి. అయితే గైర్హాజరుపై అనుమతులు, సభా విధానాలు వంటి అంశాలు కూడా ఇందులో కీలకంగా ఉంటాయి. కాబట్టి కేవలం గైర్హాజరు ఆధారంగా సభ్యత్వంపై తక్షణ నిర్ణయం వస్తుందని భావించడం సరికాదు. మొత్తానికి వైసీపీ అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయం ఆ పార్టీ రాజకీయ వ్యూహానికి పరీక్షగా మారింది. ప్రతిపక్ష హోదా అంశాన్ని ప్రజల్లోకి ఎంత బలంగా తీసుకెళ్తుంది, అసెంబ్లీకి దూరంగా ఉండటం వల్ల రాజకీయం గా లాభమా నష్టమా అన్నది కాలమే తేల్చనుంది. ప్రజా సమస్యలపై పోరాటానికి సభా వేదికను ఎంచుకుంటుందా, లేక బయట నుంచే ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తుందా



అనేది రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా మారనుంది.

**వైసీపీ రికార్డు**

చట్ట సభలే ప్రజాస్వామ్య వేదికలు. అక్కడ అన్ని పక్షాలు కలిసి ప్రజా సమస్యల మీద చర్చిస్తాయి. అలాంటి వేదికలను బహిష్కరించడం అన్నది తొలి తరంలో జరిగేది కాదు, అసలు వాకౌట్లు కూడా అప్పట్లో తక్కువగా ఉండేవి. అయితే రాను రానూ రాజకీయం పెరిగి సభలకే డుమ్మా కొడుతున్నారు. ఇక దేశంలో శాసనసభ మొత్తాన్ని లేదా సమావేశాలను ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ పూర్తిగా బహిష్కరించడం అనేది ఎక్కడా లేదని అంటున్నారు. అదే సమయంలో ఇది రాష్ట్రాల వారీగా అక్కడి రాజకీయ పరిస్థితులు అధికార ప్రతిపక్షాల మధ్య వివాదాలు లేదా సభలో తమకు సముచిత గౌరవం దక్కలేదనే కారణాలపై ఈ బహిష్కరణలు ఆధారపడి ఉంటాయి. మరో వైపు చూస్తే భారతదేశంలో అసెంబ్లీలను బహిష్కరించే పార్టీలు ఉన్నా పాక్షికంగా పరిమితంగా జరిగిన సందర్భాలు ఉన్నాయని అంటున్నారు. కొన్ని సందర్భాలలో ప్రతిపక్ష పార్టీలు నిరసనగా సభలకు దూరంగా ఉంటూ వచ్చిన నేపథ్యం ఉంది. అయితే ఒక ప్రధాన ప్రతిపక్ష పార్టీ మొత్తం అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలో బాధ్యతారాహిత్యంగా అధికార పార్టీలు విమర్శిస్తుంటాయి. సభలో చర్చల ద్వారానే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, బహిష్కరణలు సరైనవి కాదని రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతుంటారు. ఏపీలో చూస్తే మూడు సందర్భాలలో ముగ్గురు నాయకులు అసెంబ్లీ బహిష్కరణ పిలుపు ఇచ్చారు. వారే ఎన్టీఆర్, జగన్ చంద్రబాబుగా చెప్పాలి మూడున్నర దశాబ్దాల క్రితం చూస్తే ఎన్టీఆర్ 1989లో విపక్షంలో ఉన్నారు. అయితే ఆయన పార్టీకి చెందిన వారు అంతా సభకు హాజరయ్యారు. అప్పట్లో ఉప నాయకులుగా చంద్రబాబు ఇతర నేతలు కలసి టీడీపీని అసెంబ్లీలో నడిపించారు. ఇక జగన్ అయితే 2017లో అసెంబ్లీకి రావడం లేదని ఒక దండం పెట్టి మరీ జనంలోకి పాదయాత్ర కోసం వెళ్ళారు. అయితే జగన్ అప్పటికి మూడేళ్ళ పాటు అసెంబ్లీకి హాజరయ్యేవారు. చంద్రబాబు విషయం తీసుకుంటే ఆయన 2021లో వైసీపీ ప్రభుత్వ హయాంలో సభలో తనకు అవమానం జరిగిందంటూ చంద్రబాబు అసెంబ్లీని బహిష్కరించి మళ్లీ అధికారంలోకి వస్తేనే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేసి వెలువడిన సందర్భాన్ని రాజకీయ ప్రత్యర్థులు ప్రస్తావిస్తుంటారు ఇక అసెంబ్లీలను బహిష్కరించడం అన్న దానికి బీజం తమిళనాడులో జయలలిత హయాంలో పడింది అని చెప్పాల్సి ఉంటుంది. 1989 మార్చి 25న తమిళనాడు అసెంబ్లీలో జరిగిన ఘోర అవమానం కారణంగా ప్రతిపక్ష నేతగా ఉన్న జయలలిత సభను బహిష్కరించారు. డీఎంకే సభ్యుల దాడిలో అవమానానికి గురైన ఆమెమళ్ళీ ముఖ్యమంత్రిగా అడుగుపెడతాను అని భీష్మ ప్రతిజ్ఞ చేసి సభను వీడారు. ఈ సంఘటన ఆమె రాజకీయ జీవితంలో ఒక కీలక మలుపుగా నిలిచింది. ప్రజల్లో ఆమెకు సానుభూతి పెరిగింది. సరిగ్గా రెండేళ్ల తర్వాత 1991 ఎన్నికల్లో అఖండ విజయం సాధించి, తాను అనుకున్నట్టుగానే తమిళనాడు తొలి మహిళా పూర్తికాల ముఖ్యమంత్రిగా ఘనంగా అసెంబ్లీలో అడుగుపెట్టారు అయితే వైసీపీ మాత్రం 2024లో కొత్త అసెంబ్లీ ఏర్పాటు అయ్యాక అసెంబ్లీకి వెళ్ళడం మానుకుంది. ఆ పార్టీ తనకు 11 సీట్లు వచ్చినా ప్రధాన ప్రతిపక్ష పాత్ర కోరుతోంది. అయితే రూల్స్ మాత్రం అందుకు ఒప్పుకోవని స్పీకర్ ఆఫీసు చెబుతోంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీకి వైసీపీ దూరంగా ఉంటోంది. ఇప్పటికి 26 నెలలు గడచిపోయినా వైసీపీ అసెంబ్లీ వైపు చూడడం లేదు, దీని మీద ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యంలో అసెంబ్లీని ప్రతిపక్షాలు బహిష్కరించడం సరికాదని అన్నారు. ప్రజా సమస్యలపై సభలోనే తేల్చుకోవాలని ఆయన అన్నారు. వైసీపీ తీరును తప్పుపడుతూ తన రాజకీయ జీవితం మొత్తంలో ఇలాంటివి చూడలేదని అన్నారు. దేశంలో కూడా ఈ రకమైన పరిణామాలు ఎక్కడైనా జరిగాయో లేవో కానీ ఈ విషయంలో వైసీపీది కొత్త రికార్డు అని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు.

## లోకల్ ఎన్నికలు కొంపముంచాతాయా? ఏంటి?

**నెల్లూరు :** ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకంతో పాటు ఎంతో సవాల్ గా మారనున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు గ్రామం నుంచి మున్సిపల్ స్థాయి వరకు పార్టీ యంత్రాగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుంది. కార్యకర్తల్లో ఎన్నికలకు ముందు ఉత్సాహం లేదు. పదవులు లేవు. వారికి సరైన పనులు దక్కడం లేదు. ఇప్పటికీ అనేక నియోజకవర్గాల్లో వైసీపీ నేతలదే పెత్తనమని కార్యకర్తల నుంచి ద్వితీయ శ్రేణి నేతల వరకూ భావిస్తున్నారు. వీరు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మేరకు కమిట్ మెంట్ తో పనిచేస్తారన్నది మాత్రం లోలోపల పార్టీ నేతలకు కూడా సందేహంగానే కనిపిస్తుంది.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఒకలా... వచ్చిన తర్వాత మరొకలా వ్యవహరిస్తుంది. గత సాధారణ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తలు పోరాడారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా పార్టీ అగ్రనాయకత్వం హెచ్చరికలు చేస్తున్నా అత్యధిక సంఖ్యలో ఉన్న టీడీపీ శాసనసభ్యులు తమకు ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే వారికే పనులు కట్టబెడుతున్నారు కానీ, పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తల కష్టాన్ని మాత్రం గుర్తించడం లేదన్న అభిప్రాయం ఉంది. అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు ఒరిగిన ప్రయోజనమేమీ లేదని బహిరంగంగానే పార్టీ కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా వాపోతున్నారు. కానీ వారి గోడును మాత్రం పట్టించుకోవడం లేదు. కూటమి నేతల మధ్య సయోధ్య లేకపోవడం కూడా మరొక తలనొప్పిగా తయారు కావచ్చు.. మరొకవైపు ఎమ్మెల్యేల అవినీతి, అక్రమాలను కూడా చూసీ చూడనట్లు పార్టీ నాయకత్వం వదిలేస్తుండటాన్ని కార్యకర్తలు ఆగ్రహంతో ఉన్నారు. టీడీపీకి బూత్ లెవెల్ లో భారీ బలగం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత మేరకు కసి తీరా పనిచేస్తుందన్నది మాత్రం సందేహంగానే ఉంది. మరొకవైపు ప్రత్యక్ష ఎన్నికల విధానం కూడా పార్టీకి నష్టం తెచ్చి పెడుతుందని అంటున్నారు. బీసీ నినాదం ఎత్తుకున్నా అవి న్యాయస్థానాలు ఎంత మేరకు అంగీకరిస్తాయన్నది కూడా అనుమానమే. ఇప్పటికే రిజర్వేషన్లపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు చూస్తే 34 శాతం బీసీ రిజర్వేషన్లతో ఈ ఎన్నికలకు వెళ్లే అవకాశాలు కనిపించడం లే?. స్థానిక సంస్థల్లో 34శాతం బీసీ రిజర్వేషన్ల అమలును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ, న్యాయపరమైన చిక్కులు రాకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వానికి పెద్ద సవాల్. అయితే 16వ ఆర్థిక సంఘం నిధులను పొందడానికి, సకాలంలో స్థానిక సంస్థల పాలనను పునరుద్ధరించడం కోసం ఎన్నికలు నిర్వహించడం అవసరం. అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు టీడీపీకి ఛాలెంజ్ అనే చెప్పాలి.

## ఎప్పూడూ ఆ నియోజకవర్గం రాజకీయమే

**అనంతపురం :** రాష్ట్రంలో వైసీపీ వర్సెస్ టీడీపీ, జనసేన అనేలా చాలా నియోజకవర్గాలు ఉన్నాయి. కానీ, ఓ నియోజకవర్గంలో మాత్రం 'అంతకుమించి' అన్నట్టుగా ఇరు పక్షాల మధ్య ముఖ్యంగా స్థానిక నేతల మధ్య రాజకీయాలు



రగులుతున్నాయి. నానాటికీ ఈ రాజకీయ వ్యూహాలు.. పెరుగుతూనే ఉన్నాయి. అదే...ఉమ్మడి అనంతపురం జిల్లాలోని తాడిపత్రి నియోజకవర్గం. ఇక్కడ జేసీ వర్సెస్ పెద్దారెడ్డి మధ్య రాజకీయాలు నిరంతరం నిప్పులు చెరుగుతూనే ఉన్నాయి ఇతర నియోజకవర్గాల్లోనూ వైసీపీ వర్సెస్ టీడీపీ అన్నట్టుగా రాజకీయాలు ఉన్నప్పటికీ.. ఇక్కడ మరింత భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని నియోజకవర్గంలోకి రాకుండా అడ్డుకుంటామని.. ఆయన నియోజకవర్గంలో అడుగు పెట్టేది కూడా లేదని శపథం చేసిన టీడీపీ సీనియర్ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి అలానే వ్యవహరిస్తున్నారు. గత రెండున్నరేళు _గా రాష్ట్రంలో రగులుతున్న ఏకైక నియోజకవ ర్గం కూడా ఇదే కావడం గమనార్హం... నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ఎక్కడైనా ఉంటుంది. తాడిపత్రిలో మాత్రం రాజకీయాలకు ఇస్తున్న ప్రాధాన్యం వైసీపీ హయాంలోను.. ప్రస్తుత కూటమి హయాంలోనూ అభివృద్ధిని మించి ఉంటోందన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. యువ ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నా.. రాజకీయంగా జేసే వేస్తున్న అడుగుల కారణంగా.. అభివృద్ధిపై పెద్దగా చర్చ జరగడం లేదు. గత వైసీపీ దెబ్బతిన్నది కూడా ఇక్కడే. ముందుగా అభివృద్ధిపై ప్రచారం ఎక్కువగా ఉంటే.. అది అల్టిమేట్‌గా పార్టీలకు కలిసి వస్తుంది. అన్నట్టుగా తాడిపత్రి నియోజకవర్గం మారిపోవడం గమనార్హం. సహజంగా ఎన్ని కలకు ముందు రాజకీయాలు ఉంటాయి. కానీ, వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యేల మధ్య వ్యక్తిగత అంశాలు ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయి. దీనిని ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటారు? అనే అంశంపైనే తాడిపత్రి నియోజకవర్గం భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అంతకు మించి.. వ్యక్తిగత దూకుడును ప్రజలు అర్థం చేసుకుంటారా.. లేదా? అనేది చూడాలి. ప్రస్తుతం అయితే.. జేసీ హవా ఓ రేంజ్ లో సాగుతోందన్నది వాస్తవం.

## సమాజంలో సమూల మార్పులు విద్యతోనే సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 10,000 పాఠశాలల్లో 'వన్ క్లాస్ - వన్ టీచర్' విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చామని వెల్లడించారు. 'ప్రభుత్వ పాఠశాలల్లో అధికంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులే చదువుకుంటారు. వారిపై ఉపాధ్యాయులు మరింత ఆప్యాయత, శ్రద్ధ చూపాలి. చదువులో వెనుకబడిన పిల్లలను ప్రోత్సహించి ముందుకు నడిపించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. నేటి సమాజంలో విద్యార్థుల్లో పెరుగుతున్న చెడు వ్యసనాలను కట్టడి చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి. అదేవిధంగా ఈ సమస్య పరిష్కారానికి 'ఈగల్ క్లబ్' కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల విశాఖలో ఓ విద్యార్థి మృతిచెందడం ఎంతో బాధాకరమని' లోకేశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా పలువురు ఉపాధ్యాయులతో లోకేశ్ నేరుగా మాట్లాడారు. బోధనలో వారు అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక వారి సమస్యలు, సూచనలను స్వీకరించారు. విద్యావ్యవస్థ మెరుగుదల కోసం ప్రతి నెలా ఈ క్లస్టర్ సమావేశంలో తాను స్వయంగా పాల్గొంటానని హామీ ఇచ్చారు. లోపాలను సరి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. అంతకుముందు, విజయనగరం వై జంక్షన్ వద్దకు చేరుకున్న లోకేశ్‌కు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మరియు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. డప్పుల దరువులతో, వివిధ రకాల జానపద కళారూపాలతో ఆయనకు స్వాగతం పలికారు. లోకేశ్‌ను చూసేందుకు విజయనగరానికి చెందిన మోహన్?రావు అనే ఓ టీడీపీ కార్యకర్త సైకిల్?పై వచ్చాడు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గర్ల్స్ స్కూల్ వద్ద లోకేశ్?తో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫొటోలు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన ఆయన ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.

## స్వచ్ఛత మనందరి బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

ప్రతి గ్రామానికి స్వచ్ఛ రథాలను పంపుతున్నామన్నారు. ఇంట్లోని చెత్త ఇస్తే బదులుగా మరొకటి ఇస్తారన్నారు. అభివృద్ధి అంటే పరిశ్రమలు, పెట్టుబడులు, కంపెనీలే కాదని స్వచ్ఛమైన ప్రాంతాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛత, పరిశుభ్రత కోసం ఆలోచించాలని సూచించారు. స్వచ్ఛత కోసం ముందుకొస్తున్న ప్రతిఒక్కరినీ అభినందిస్తున్నామన్నారు. మన ఊరు - మన బాధ్యత సంకల్పం అందరూ తీసుకోవాలన్నారు. మన ఇల్లు, వీధి, కార్యాలయం, బహిరంగ ప్రదేశాలు అన్నీ పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. ఆరోగ్యకర జీవనానికి స్వచ్ఛత మరింత అవసరం సీఎం చంద్రబాబు అన్నారు.

త్వరలోనే అనకాపల్లి, విశాఖకు గోదావరి నీళ్లు తెస్తామన్నారు. అనకాపల్లి జిల్లాలోని ప్రతి చెరువు, రిజర్వాయర్ నింపే బాధ్యత తమదని, సెప్టెంబర్ తొలి వారంలోనే అనకాపల్లికి నీళ్లు తెచ్చి చూపిస్తామని స్పష్టం చేశారు. క్వాంటం కంప్యూటర్ మన దేశానికి వస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. అమరావతి రావడం గర్వంగా భావిస్తున్నామన్నారు.

ఇంటిపై సోలార్ ప్యానెల్ పెట్టుకుంటే ఒక్క రూపాయి ఖర్చు ఉండదని సూచించారు. ఆడబిడ్డల కోసం 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారు. రాబోయే రోజుల్లో 3 గ్యాస్ సిలిండర్ల డబ్బులు 4 నెలలకోసారి జమ చేస్తామన్నారు. ఇండక్షన్ స్టవ్‌లు పెట్టుకుంటే గ్యాస్‌తో కూడా అంత పని ఉండదని వివరించారు. 2047కు మోదీ నాయకత్వంలో దేశం అగ్రదేశంగా వికసిత్ భారత్ వెలుగొందుతుందన్నారు. 2047కు తలసరి ఆదాయం రూ.50 లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వివరించారు. 'డేటా సెంటర్ వస్తే లక్షల మందికి మంచి ఉద్యోగాలు వస్తాయి. ఆదాయం కూడా ఆకాశమే హద్దుగా ఉండబోతుంది. మంచి పనులు చేస్తుంటే అడ్డుకోవడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు. గూగుల్ డేటా సెంటర్ కోసం సుందరమైన విశాఖకు వచ్చారని వేరే రాష్ట్రాలు ఆశ్చర్యపోతే ఇక్కడుండే వాళ్లు కొద్దిమంది జెండాలు పట్టుకుంటారన్నారు. ఇంతవరకూ డేటా సెంటర్ ప్రారంభం కాలేదు అప్పుడే నీళ్లు ఇంకిపోయాయంటారు. తాగడానికి నీళ్లు లేవంటూ దుష్ప్రచారం ప్రారంభించారు.'

## ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తాం

-మొదటిపేజీ తరువాయి

, నిర్వాసితులకు పరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పూర్తికాని వెలిగొండను పూర్తయినట్లు జగన్ జాతికి అంకితం చేయడం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అని విమర్శించారు.

**3 దశాబ్దాల కల**

నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ.900 కోట్ల పరిహారంలో జగన్ ప్రభుత్వం పైసా కూడా చెల్లించలేదని ఆరోపించారు. నిర్వాసితులను మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని దుయ్యబట్టారు. ప్రాజెక్టు పనులతో పాటు నిర్వాసితుల సంక్షేమానికీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మొత్తం 7 నిర్వాసిత కాలనీల్లో 4 కాలనీల్లో 100 శాతం మౌలిక వసతులు పూర్తయ్యాయని, మిగిలిన 3 కాలనీల్లో పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. కరువు, ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు వెలిగొండ వరమని, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. 3 దశాబ్దాల కల నెరవేరుతున్నందుకు నిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యల్ని వారు స్వాగతించారు. 'మా ముప్పై ఏళ్ల కల ఇప్పుడు నెరవేరుతోంది. మంత్రి నిమ్మల రామానాయుడు అపర భగీరథుడిలా ప్రయత్నం చేసి మాకు అండగా నిలబడ్డారు. ఆయన కృషి వల్లే వెలిగొండ పూర్తయ్యింది. ప్రతీ నిర్వాసితుడికి ఆర్‌అండ్ ఆర్ సొమ్ము జమ చేశారు. మాకు చాలా సంతోషంగా ఉంది. కూటమి ప్రభుత్వం మాకు అన్ని వేళలా అండగా ఉంది.' 40 రోజుల్లో 3 విడతలుగా రూ. 768 కోట్లు నిర్వాసుల ఖాతాల్లో వేశాం. వెలిగొండ ప్రాజెక్ట్ అందుబాటులోకి రావడంతో పాటు దీనికోసం భూములిచ్చిన, ఆస్తులు కోల్పోయిన వారికి న్యాయం చెయ్యడానికి సమ ప్రాధాన్యం ఇచ్చాం. ఈ మేరకు సీఎం చంద్రబాబు సంకల్పించారు. ఆఖరి నిర్వాసితుడి వరకూ ప్రతీ పైసా చెల్లించేలా నేను బాధ్యత తీసుకుంటాను.'

## లోకల్ పోల్స్ కోసం జనసేన ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

స్థానాలు, పట్టున్న ప్రాంతాలను గుర్తించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో జనసేన శ్రేణుల మనోభావాలు, స్థానిక రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ఇదే సమయంలో కొన్ని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో కూటమి ధర్మానికి భిన్నంగా జరుగుతున్న పరిణామాలు, జనసేన శ్రేణుల అసంతృప్తిపై సమావేశంలో ఎమ్మెల్యేలు పార్టీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పవన్.. కార్యకర్తల మనోభావాలు, అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ఐక్యతను కాపాడుకుంటూనే, జనసేన బలం ఉన్న ప్రతిచోటా గౌరవప్రదమైన ప్రాతినిధ్యం దక్కేలా చూస్తామని, రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన తన సత్తా చాటుతుందని పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపారు.

**జనసేన కేడర లో కొత్త జోష్**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్థానిక సంస్థల ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. ఈసారి రాజీ పడకూడదని నిర్ణయించుకున్నట్లు ఆయన మాటలను బట్టి తెలుస్తోంది. కూటమిలో పొత్తుకు భంగం కలగకుండా, తమకు నష్టం జరగకుండా స్థానాలను తీసుకోవాలని పవన్ కల్యాణ్ నిర్ణయించుకున్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. ఇదే అభిప్రాయాన్ని త్వరలో చంద్రబాబు నాయుడు ముందు కూడా ఉంచనున్నారు. శాసనసభ ఎన్నికల తరహాలో తమ పార్టీకి తక్కువ స్థానాలు ఇవ్వాలన్న ఆలోచన ఉంటే వాటిని సరిచేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించనున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 21 స్థానాల్లో పోటీ చేయడం అనేది అప్పటి పరిస్థితుల వరకే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల వ్యూహం వర్తించదు.. జనసైనికులు, వీర మహిళల ఆత్మగౌరవం కాపాడుతామని పవన్ కల్యాణ్ అనడం చర్చనీయాంశమైంది.. త్వరలోనే కమిటీలను నియమించి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని కూడా పవన్ నిర్ణయించారు. జనసేన శాసనసభ పక్ష సమావేశంలో పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై లోతుగా చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలకు చెప్పారు. నేడు కేరళం కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లనున్నారు. నేటి నుంచి 20 రోజులపాటు కేరళంలోని ప్రకృతి వైద్య చికిత్సా కేంద్రంలో ఉండనున్న పవన్ చికిత్స చేయించుకోనున్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ

**మచిలీపట్నం ఆగస్టు 22(మీ వార్త ప్రతినిధి)** కృష్ణ జిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ వన్నారు గ్రామములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఈ రోజు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ గోపు సత్యనారాయణ పాల్గొన్నారు.
కూటమి ప్రభుత్వం ప్రతిష్టతమముగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో గ్రామస్థులుతో కలిసి పాఠశాల ఆవరణమును పరిశుభ్రము చేసి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామస్థులుతో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు.
ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరించి, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్‌ను దూరం పెట్టినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని ఆయన



పేర్కొన్నారు. పర్యావరణానికి పొంచి ఉన్న ముప్పు ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి మరియు ప్రజల ఆరోగ్యానికి కలిగే నష్టాలు, నీటి కాలుష్యం ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవక నీటి వనరులను కలుషితం చేస్తున్నాయి.
ఆరోగ్య సమస్యలు ప్లాస్టిక్ బాటిల్స్‌లో నీరు తాగడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ప్రజలు సమన్వయంతో పనిచేసి ప్లాస్టిక్ రహిత గ్రామముగా తీర్చిదిద్దాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వర ప్రసాద్ ,గోపు వెంకటరమణ,బోలిశెట్టి నాని, చీటికీనేటి సీతారామయ్య, సిద్ధిరెడ్డి పాండురంగరావు ,వంకా కాశీ, జొన్నల రాము, జొన్నల రామాంజినేయులు,అడ్డాల సుగ్రీవుడు,వంకా భైరవమూర్తి,గణపబత్తుల నాగ పాము,గణపబత్తుల యేసురాజు,ఈవన నాగేశ్వరావు, ప్రకాశరావు,పసుపులేటి నాంచారయ్య, కమ్మగట్టి బాబురావు ,స్వర్ణ గ్రామ సిబ్బంది, ఏ ఎన్ ఎమ్, ఆశవర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, గోకపై విజయకుమార్ మరియు తదితరులు పాలొగొన్నారు

# బాల కార్మిక నిర్మూలనతో పాటు విద్యార్థులకు మహిళా భద్రత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై విస్తృత అవగాహన

పోలవరం ఎస్సై పి. అప్పారావు

**పోలవరం మీ వార్త ఆగష్టు 22** ఏలూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ కె. జయకృష్ణ సూచనలతో పోలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. అప్పారావు ఆధ్వర్యంలో ఈరోజు పోలవరం ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమంలో భాగంగా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి స్థానిక వ్యాపార సంస్థలు మరియు దుకాణాల వద్ద బాల కార్మిక నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కల్పించారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎటువంటి పనుల్లోనూ నియమించరాదని, వారిని బాల కార్మికులుగా ఉపయోగించడం చట్టరీత్యా నేరమని వ్యాపారులు, దుకాణ యజమానులు మరియు ప్రజలకు వివరించారు. పిల్లలందరికీ విద్య అందించడం ప్రతి తల్లిదండ్రి, యజమాని మరియు సమాజం యొక్క బాధ్యత అని తెలియజేశారు. పిల్లలను పనులకు పంపకుండా తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.అనంతరం సాయి స్కూల్‌లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళల మరియు బాలికల భద్రత, మహిళలపై జరిగే నేరాల నివారణ, నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన, రోడ్డు భద్రతా నియమాల పాటింపు వంటి అంశాలపై వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని సూచించారు. రోడ్డు భద్రత పట్ల విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు మరియు సమాజంలో కూడా అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలు మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.సైబర్ నేరాలపై కూడా విస్తృత అవగాహన కల్పిస్తూ, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, మెసేజ్‌లు మరియు సోషల్ మీడియా మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎవరితోనూ ఓటీపీ లు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డులు మరియు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని వివరించారు.విద్యార్థుల భద్రత దృష్ట్యా పోక్సో చట్టం గురించి తెలియజేస్తూ, పిల్లలపై లైంగిక వేధింపులు మరియు దుర్వినియోగం తీవ్రమైన నేరాలని వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినా లేదా వేధింపులకు గురిచేసినా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.
అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 112 పోలీసు అత్యవసర




సేవలను వినియోగించుకోవాలని, మొబైల్ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా జజు×= పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసి మొబైల్‌ను బ్లాక్ చేసుకునే విధానంపై కూడా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పి. అప్పారావు మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు విద్యతోనే నిర్మితమవుతుందని, బాల కార్మిక వ్యవస్థకు సమాజంలో స్థానం ఉండకూడదని అన్నారు. విద్యార్థులు మంచి అలవాట్లు అలవర్చుకొని, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు మరియు ఇతర సామాజిక దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రత, మహిళల రక్షణ, బాలల సంరక్షణ మరియు నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

# గిరిజనుల హక్కులను కాలరాస్తూ భూస్వాములకు కొమ్ముకాస్తున్న అధికారులు, పోలీసులు




సీపీఎం ఆధ్వర్యంలో ఆర్‌డీఓ కార్యాలయం ఎదుట మహా ధర్నా

**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 22 ( మీ వార్త ప్రతినిధి ):** కేంద్ర, రాష్ట్ర కమిటీ నాయకుల పాల్గొన్నారు గిరిజనుల హక్కులను కాలరాస్తూ, గిరిజన భూముల విషయంలో అధికారులు, పోలీసులు భూస్వాములకు కొమ్ముకాస్తున్నారని సీపీఎం నాయకులు ఆరోపించారు. గిరిజనుల భూములు, హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఎం నాయకులపై నమోదు చేసిన అక్రమ కేసులు, రౌడీషీట్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణం లో మహా ధర్నా నిర్వహించారు. బుట్టాయిగూడెం రోడ్డులోని పాత పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన గిరిజనులు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఆర్‌డీఓ కార్యాలయానికి చేరుకుని అక్కడ మహా ధర్నా చేపట్టారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు నాగమణి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం మాట్లాడుతూ గిరిజనుల భూములు, హక్కుల కోసం పోరాడుతున్న తెల్లం రామకృష్ణ, అందుగుల ఫ్రాన్సిస్, తెల్లం దుర్గారావు తో పాటు పలువురు సీపీఎం నాయకులపై అక్రమంగా కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. వారిపై మోపిన రౌడీషీట్లను కూడా వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.
ఎల్‌టీఆర్ భూములు, కోర్టు పరిధిలో ఉన్న భూముల విషయంలో పోలీసులు జోక్యం చేసుకోవడం, భూస్వాములకు అనుకూలంగా వ్యవహరించడం సరికాదని వారు హెచ్చరించారు. గిరిజనులకు చెందాల్సిన భూములు గిరిజనులకే దక్కేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎల్‌టీఆర్ భూములను ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో చేర్చి గిరిజనుల మధ్య ఘర్షణలు సృష్టించవద్దని కోరారు. భూ వివాదాల్లో పోలీసుల జోక్యాన్ని నివారించి, చట్టపరంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులు, భూముల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, అక్రమ కేసులు, రౌడీషీట్లను ఎత్తివేయాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.లింగరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, పిల్లి రామకృష్ణ, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి వై.సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు. సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసి తో పాటు ఇతర పార్టీల నాయకులు కూడా ధర్నాకు మద్దతు ప్రకటించి పాల్గొన్నారు.వీటితోపాటు జిల్లా కమిటీ సభ్యులు ఏ ఫ్రాన్సిస్, పి మంగరాజు, వెంకట్రావు, కారం భాస్కర్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## భూపతి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ వారి నిర్వహించిన పీఠిక వ్యాసరచన పోటీలో 18 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు

**మలికిపురం ఆగస్టు 22(మీ వార్త విలేఖరి ఐ రవి).** క్లిష్టమైన రాజ్యాంగ పీఠిక అంశాన్ని చాలెంజ్ గా తీసుకొని వ్యాసాలు రాసి పంపించిన విద్యార్థిని విద్యార్థుల ధైర్య సాహసాల్ని మేము వెల కట్టలేకుండా ఉన్నాం, వారి ప్రయత్నాన్నీ అభినందిస్తూ, వారికి వచ్చిన మార్కులతో ప్రమేయం లేకుండా వ్యాసరచన పోటీలో పాల్గొన్న అందరినీ అభినందిస్తూ, వివిధ పాఠశాలల నుంచి మాకు అందిన 125 దరఖాస్తుల నుంచి, 18 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. వీరిని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం అని ఎంచడాని కి మేం సాహసం చేయలేదు.18 మందిని సమానంగా పరిగణించి వారికి ఒకే రకమైన బహుమతిని అందజేయాలని నిర్ణయించుకున్నాం.
బహుమతి పొందిన వారి పేరు వారి స్కూల్ పేరు, గ్రామము తెలియజేస్తున్నాం.
1) ఏ.ఆనంది నెక్సజన్ స్కూల్ తాటిపాక
2) ఐ.జస్వంత్ ఓజూ హై స్కూల్ బట్టేలంక
3) కే.గీతిక వివేకానంద హై స్కూల్ విశ్వేశ్వరాయపురం
4) కె.రేష్మ శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ బట్టేలంక
5) బి.జావేలిన్ జడ్పీ హైస్కూల్ విశ్వేశ్వరపురం
6) బి.ప్రణతి జిల్లా పరిషత్ హై స్కూల్ విశ్వేశ్వరయ పురం
7) వి లక్ష్మి శశాంక్ గౌతమి స్కూల్ మలికిపురం.
8) కే.దేవి జడ్పీ హైస్కూల్ బట్టేలంక
9) కే ప్రవల్లిక గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ గూడవల్లి
10) కె.పరిమళ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ విశ్వేశ్వరాయపురం.
11) సిహెచ్ . లక్ష్మి తనూజ నెక్షజన్ స్కూల్ తాటిపాక
12) జి.దుర్గా భవిత జడ్పీ హైస్కూల్ విశ్వేశ్వరాయపు

## మినుముల సాగులో ఆధునిక యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ

మండల వ్యవసాయ అధికారి కె. రాంబాబు




**పోలవరం మీ వార్త ఆగస్టు 22** పోలవరం మండలంలోని జిల్లేడు రైతు సేవా కేంద్రంలో మిషన్ ఆత్మనిర్భర్ అపరాల పథకం కింద రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి కె. రాంబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా మినుముల సాగులో అనుసరించాల్సిన ఆధునిక యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. విత్తన శుద్ధి ద్వారా మొలక శాతం పెరగడంతో పాటు భూమి ద్వారా వచ్చే తెగుళ్ల నుంచి పంటను సుమారు 20 రోజుల పాటు రక్షించవచ్చని తెలిపారు. ఒక కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బెండాజిమ్ లేదా మాంకోజెబ్ మందును కలిపి విత్తన శుద్ధి చేయాలని సూచించారు. కలుపు నివారణలో భాగంగా విత్తిన వెంటనే పెండిమిథలిన్ 30 శాతం ఈసీ మందును ఎకరాకు ఒక లీటరు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. గడ్డి జాతి కలుపు నివారణ కోసం విత్తిన 20 నుంచి 25 రోజుల తరువాత క్విజాలోఫోప్ ఎథైల్ 5 శాతం ఈసీ మందును ఎకరాకు 400 మిల్లీలీటర్లు చొప్పున 300 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. వెడల్పాకు కలుపు నివారణకు ఇమాజెథాపైర్ 10 శాతం ఎస్ఎల్ మందును ఎకరాకు 300 నుంచి 400 మిల్లీలీటర్ల చొప్పున ఉపయోగించాలని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. గంగాభవాని, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రఘు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**జంగారెడ్డిగూడెం, ఆగస్టు 22 ( మీ వార్త ప్రతినిధి ):** పద్మ విభూషణ్, మాజీ కేంద్రమంత్రి మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని చిరంజీవి యువత మెగా యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కరాటం రాంబాబు మరియు చిరంజీవి యువత గౌరవ అధ్యక్షులు మద్దాల ప్రసాద్ జడ్పిటిసి సభ్యులు పోల్నాటి బాబ్జి, పెనుమర్తి రామకుమార్, గురుజు ఉమామహేశ్వరి, చిరంజీవి యువత అధ్యక్షులు ఉక్కుర్తి సీతారాం, ధాకారపు కృష్ణ, చిన్ని రామ సత్యనారాయణ , రాజాన పండు,పాలపర్తి శ్రీనివాస్ ,ఆకుల రాకేష్ ,అచ్యుత శ్రీనివాస్,వలవల తాతాజీ, రంగనాథ మరియు పెద్దలు మాట్లాడుతూ చిరంజీవి కు శు భాకాంక్షలు. తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుద్దాల నాగు, గోల్ల బుజ్జి ,మండవల్లి రాంబాబు,దొండపాటి పుల్లారావు , నీలి వెంకట్ ,షేక్ పీరు ,ఆది విష్ణు వసంతాటి మంగరాజు,బోయిన ఎంకన్న ,అయినాల ముత్యాలరావు కొండవీటి చిట్టిబాబు ,కాసగాని రామారావు, కొత్తపెల్లి సురేష్ దివార్ సింగ్, పీతల కృష్ణ మరియు మెగా యూత్ ఫోర్ సభ్యులు జిల్లా కో కన్వీనర్ దొండపాటి పండు కొల్లి రామ్ సూరి పట్టణ కన్వీనర్ సుబ్రహ్మణ్యం భోగాదులు సురేష్, ప్రవీణ్ ,ఓంకార్ యాతం సుధీర్ వైడి ప్రసాద్ ప్రగడ సత్తిబాబు, కన్నూరి సందీప్ పోల్నాటి రాజు ,గోపిశెట్టి పవన్, కర్రీ సాయి , అంజి,నయీమ్ ,నాగు, భాను నీలి లింగా, పెదమల్ల బాలు , మద్దీపాటి శ్రీను, చింతల శ్రీను, ఉదర బాబీ,శివ , తేజ తదితరులు పాల్గొన్నారు

# టిడిపి నాయకుల మాటలు గురువింద సామెతలా ఉన్నాయి --- మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్

కుక్కునూరు, వేలేరుపాడు

**(మి వార్తా ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ నాయకులు నాయకుడు, పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు పై చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ అన్నారు. టీడీపీ నాయకులకు మేము ఒక బహిరంగ సవాల్ విసురుతున్నాం. గురువింద తన కింద నలుపు ఎరగదన్నట్టుగా తమపై వస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, ఎదుటివారిపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి అని అన్నారు... గిరిజనులు స్వయంగా తమ సమస్యలను, ఆరోపణలను బహిరంగంగా చెబుతుంటే వాటిపై సమాధానం చెప్పకుండా ప్రశ్నించిన వారిపై ఎదురుదాడి చేయడం ఎంతవరకు సమంజసం? ముందుగా ఆ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి నిజానిజాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు...

కుక్కునూరు మండల స్థాయిలో జరుగుతున్న కొన్ని అంశాలపై మీ పార్టీకి అనుకూలంగా భావించే మీడియా సంస్థల్లో కూడా అవినీతి కథనాలు వచ్చాయి...

మీకు మద్దతుగా ఉండే మీడియానే ప్రశ్నలు లేవనెత్తుతున్నప్పుడు, వాటికి సమాధానం చెప్పకుండా నాలుగు మాటలు మాట్లాడి విషయాన్ని పక్కదారి పట్టించాలని చూస్తే ప్రజలు నమ్మే రోజులు పోయాయి అని అన్నారు...మేము భూములు ఇచ్చే రైతులకు వ్యతిరేకం కాదని, భూములు మీద జరిగే అవినీతికి మాత్రమే మేము వ్యతిరేకమని, భూములు ఇచ్చే రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి రూపాయి రైతులకు అందాలని, మధ్యలో ఎటువంటి అవినీతి జరగకూడదని అన్నారు, ఎంత ధర ప్రకటిస్తున్నారో కూడా ముందుగా రైతులకు తెలియచెయ్యలని అన్నారు..

నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజల మధ్య మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందిన తెల్లం బాలరాజు పై ఆధారాలు లేకుండా బురదజల్లే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆరోపణలు చేస్తే వాటికి ఆధారాలు చూపాలని, లేకపోతే ప్రజల ముందు నిజాలు చెప్పడానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు.

మీ ఎమ్మెల్యేను తీసుకుని బుట్టాయిగూడెం వస్తామని చెబుతున్నారు కదా... తీసుకుని రండి. మా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ని తీసుకుని మేము కూడా వస్తాం. స్థలం, సమయం మీరే నిర్ణయించండి.

బహిరంగ చర్చకు మేము పూర్తిగా సిద్ధమని తాండ్ర రాజేష్ ప్రకటించారు...2024 ఎన్నికల సమయంలో మీ ఎమ్మెల్యే ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించిన ఆస్తులు ఎంత? ఇప్పుడు ఆస్తులు ఎంత? ఆస్తులు పెరిగి ఉంటే వాటికి సంబంధించిన చట్టబద్ధమైన వివరాలు, ఆధారాలు ఏమిటి? ప్రజల ముందు చర్చించడానికి సిద్ధమా? అని ప్రశ్నించారు...మాజీ ఎమ్మెల్యే బాలరాజు చేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి.. గాల్లో నుంచి ఆరోపణలు చేయలేదని, గిరిజన రైతులు స్వయంగా టీవీ ఛానళ్లలో మాట్లాడిన అంశాలు, పత్రికల్లో వచ్చిన కథనాలు, ప్రజలు వ్యక్తం చేసిన ఆవేదనల ఆధారంగా మాత్రమే ప్రశ్నలు లేవనెత్తారని తెలిపారు...



అలాంటి వార్తల్లో ఉన్న అసలు అంశాలను పక్కనపెట్టి, వాటిపై స్పష్టమైన సమాధానం చెప్పకుండా బాలరాజు గారిని వ్యక్తిగతంగా విమర్శించడం ఎందుకని ప్రశ్నించారు... గిరిజన రైతులు తమ భూముల విషయంలో అన్యాయం జరిగిందని బహిరంగంగా చెబుతున్నారు. కొన్ని పేర్లు, అంశాలను కూడా ప్రజలు బహిరంగంగా ప్రస్తావిస్తున్నారు. అలాంటి ఆరోపణలపై ప్రశ్నించిన నాయకుడిపై విమర్శలు చేయడం కాదు, ముందుగా ఆ ఆరోపణల్లో నిజానిజాలు తేల్చాలి అని డిమాండ్ చేశారు...ప్రస్తుతం అధికారంలో మీరే ఉన్నారని, అధికార యంత్రాంగం కూడా మీ చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఆరోపణల్లో నిజం ఉందని భావిస్తే విచారణ జరిపించండి. నిజానిజాలను ప్రజల ముందు పెట్టండి. తప్పు జరిగి ఉంటే ఆధారాలతో నిరూపించండి అని సవాల్ విసిరారు..2022 గోదావరి వరదల సమయంలో కూడా "మేమే అన్నీ చేశాం" అంటూ కొందరు నాయకులు ఇప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని తాండ్ర రాజేష్ అన్నారు...

ఒక్కసారి కూరగాయలు తీసుకొచ్చి ఇచ్చి, మొత్తం సహాయం మేమే చేశామని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు...ఆ వరదల సమయంలో ప్రజలు, నిర్వాసితులు ఎలాంటి కష్టాలను ఎదుర్కొన్నారో అందరికీ తెలుసన్నారు. ఆ సమయంలో మా నాయకత్వంలో దాదాపు 13 వేల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.2,000 చొప్పున ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. నాలుగు దఫాలుగా కూరగాయలు పంపిణీ చేశామని, బియ్యం, పప్పులు, వంట నూనెలు, పాల ప్యాకెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు, ఇతర నిత్యావసర వస్తువులు అందించామని తెలిపారు.

నిర్వాసితుల వద్దనే భోజనాలు ఏర్పాటు చేసి వారికి అండగా నిలిచామని పేర్కొన్నారు...ఇది ప్రచారం కోసం చెప్పుకునే మాట కాదని, ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారి పక్కన నిలబడి చేసిన సేవ అని అన్నారు.. ఇవన్నీ కాకుండా మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు నిర్వాసితుల కోసం స్వచ్ఛంద సేవా సంస్థలతో మాట్లాడి 10 లారీల కూరగాయలను నిర్వాసితులకు పంపించేలా కృషి చేశారని తెలిపారు... ఇది ప్రజల పట్ల ఆయనకున్న బాధ్యతకు నిదర్శనమన్నారు.

ప్రజలకు వాస్తవాలు చెప్పండి

టీడీపీ నాయకులకు మా విజ్ఞప్తి ఒక్కటేనని---మేమేం చేశామో మాకు తెలుసని, ప్రజలకు కూడా తెలుసని అన్నారు. ఒకటి రెండు కార్యక్రమాలు చేసి "మొత్తం మేమే చేశాం" అని చెప్పుకోవడం మానుకుని ప్రజలకు వాస్తవాలు చెప్పాలని సూచించారు...

ప్రజల సమస్యలపై ప్రశ్నించిన నాయకుడిని వ్యక్తిగతంగా విమర్శించడం సరి కాదన్నారు.ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నిజం ఉంటే ఆధారాలు ప్రజల ముందు పెట్టాలని, ఆరోపణలు ఉంటే విచారణ జరిపించాలని, నిజానిజాలను తేల్చాలని డిమాండ్ చేశారు... విచారణకు మేము సిద్ధం. నిజాలపై చర్చకు సిద్ధం. ఆస్తుల లెక్కలపై బహిరంగ చర్చకు సిద్ధం. అబద్ధపు ఆరోపణలకు మేము భయపడేది లేదని, ప్రజల కోసం మాట్లాడటాన్ని ఆపేది లేదని, నిజం కోసం పోరాడటాన్ని ఆపేది లేదని స్పష్టం చేశారు...

చివరికి నిజం ఎవరిదో ప్రజలే తీర్పు చెబుతారని తాండ్ర రాజేష్ అన్నారు...

ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు, జడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ.2 గాడిద రామచంద్రం, రావు వినోద్, మల్లేలా చంటి నాయుడు, రాయి సత్యనారాయణ, మోకారాల సతీష్, పగిల్లా అనిల్, భట్టు వీరబాబు, భట్టు రమేష్, దాడి వెంకన్న, అమరవరపు భాస్కర్, గుమ్మల ఆచయ్య, గూడపాటి ప్రభాకర్, రాయి మధు, కుచర్లపాటి రంగరాజు, మాచవరపు నర్సింహారావు, గంజి శ్రీను, బాసిపోయిన సంతోష్, పాములా లక్ష్మణ్, గంజి వెంకటావ్, మోదుగు కృష్ణ, రణదీప్ తదితరులు పాల్గొన్నారు..

# కృత్తివెన్ను లో మెగాస్టార్, పద్మభూషణ్ చిరంజీవి గారి జన్మదిన వేడుకలు



**కృత్తివెన్ను ఆగస్టు 22(మీ వార్త ప్రతినిధి)** ఎండపల్లి గ్రామపంచాయతీ గాంధీనగరం గ్రామంలో మెగాస్టార్, పద్మభూషణ్ చిరంజీవి గారి జన్మదిన వేడుకలు అభిమానుల సమక్షంలో శనివారం సాయంత్రం వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య మరియు గ్రామస్తుల సమక్షంలో కేకులు కట్ చేసి స్వీట్లు, మిఠాయిలు పంచుకున్నారు. సినీ నటుడు గానే కాకుండా రాజకీయ రంగంలో సైతం తనదైన ముద్ర వేసిన చిరంజీవి ఘనత గురించి, ప్రజలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా వివరించారు.

# ఓటు మార్పు చేర్పులకు స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమం..

స్పెషల్ క్యాంపు లను పరిశీలించిన తహశీల్దార్ సాయి రాజు ,ఎంపీడీవో మణి కుమారి



**పోలవరం మీ వార్త ఆగస్టు 22** పోలవరం మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 22,23 మరియు 29, 30 తేదీలలో ఓటర్లుకి సంబంధించిన స్పషల్ క్యాంపెయిన్ డేస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పోలవరం తహశీల్దార్ సాయి రాజు ,ఎంపీడీవో మణి కుమారి సూచించారు.స్పెషల్ క్యాంపెయిన్ సందర్భంగా బిఎల్ఓ లకు అవసరమైన మెటీరియల్ కాళీ ఫామ్స్ తో పాటుగా మొబైల్ పవర్ బ్యాంకు లను అందజేశారు. కొత్తగా ఓట్లు నమోదు చేసుకున్నవారు, వాటర్ లిస్ట్ లో పేర్లు డోర్ నెంబర్లు మొదలైనవి సరిచేసుకొనుటకు, ఒక ప్రదేశము నుండి మరొక ప్రదేశమునకు తమ ఓటును బదిలీ చేసుకొనుటకు అవకాశం ఉన్నందున,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం స్పెషల్ క్యాంపు లను బి ఎల్ ఓలా పనితీరును తహసిల్దార్ సాయిరాజు, ఎంపీడీవో మణి కుమారి పర్యవేక్షించారు.

# కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల అభివృద్ధి--సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమం

**కృత్తివెన్ను ఆగస్టు 22(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలం యూనిట్ 32 లో పెడన నియోజకవర్గం,శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గారి ఆదేశానుసారం కృత్తివెన్ను మండలం లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న "కూటమి ప్రభుత్వం 2 ఏళ్ల అభివృద్ధి--సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా , యూనిట్ 32 లో బూత్ నెం 171,172,196,లో యండపల్లి,మునిపెడ,గ్రామాల్లో ఇంటింటికి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి--సంక్షేమ ఫలాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వాస్తవాలను వివరించడమే ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు ప్రజలతో మమేకమై పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య మాట్లాడుతూ పెడన



నియోజకవర్గంలోని రైతులను రైతు కూలీలను దృష్టిలో పెట్టుకుని నాలుగు మండలాలను కరువు మండలాలు చేసేవిధంగా శాసన సభ్యులు కృష్ణ ప్రసాద్ ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో మాట్లాడాలని అలానే రైతులకు ప్రభుత్వం అండగా ఉండేలా మాట్లాడాలని కోరారు వైసిపి ఫేక్ ప్రచారాలను కూటమి నాయకులు ఎండగట్టాలని కోరారు ఎల్నినో ప్రబావంతో దేశం మొత్తం వర్షాభావ పరిస్తితి ఏర్పడింది అని ప్రజలు అర్థం చేసుకుంటుంటే పని పాట లేని కొందరు వైసిపి వాళ్ళు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ప్రభుత్వమీద వ్యవస్థల మీద అక్కసు వెళ్ళక్కుతున్నారని దుయ్యబట్టారు ఒక్క ఛాన్స్ అంటే నమ్మి 151సీట్లు కట్టబెట్టారని తీరా పరిపాలన చూసి మధ్య లో 5 తీసి 11 కు పరిమితం చేసారు కానీ ఈసారి 11 తీసి 5 కు పరిమితం అవుతారు ఇలానే నడిస్తే ఈ కార్యక్రమంలో పిన్నెంటి రత్తయ్య,దాసరి ఆదినారాయణ,కాకర ఇజ్రాయెల్ ,పాలపర్తి రాజేష్,గుమ్మళ్ళ రఘు,దాసరి శ్రీను,పుప్పాల నరసింహారావు,బత్తుల పూర్ణ,పిన్నెంటి గంగరాజు,పిన్నెంటి గణేష్,కొప్పర్తి శ్రీరామూర్తి,ఈమన రాంబాబు,ఈమన చిన్నా,పిన్నెంటి శ్రీను,పిన్నెంటి బాబి,రాంబాబు,దాసరి మురళి,తోట జయబాబు,గంటా బాలమురళీకృష్ణ ,గంటా రాంబాబు,జన్యావుల నాగబాబు,కన్నా అంజి,కొప్పర్తి ధర్మారావు,పిన్నెంటి వాసు,జన్యావుల శ్రీను,సూదాబత్తుల మారుతి,జన్యావుల చిన్నా,పిన్నెంటి హరి,సుంకర దినేష్,వీరవల్లి మహేష్,పాలపర్తి తాతాజి,బూసి ఏసుపాదం,పాశం సుబ్బారావు, మరియు కూటమి కర్యకర్తలు గ్రామస్తులు మహిళలు,యువకులు అధికసంఖ్యలో పాల్గొని ,కూటమి ప్రభుత్వం రెండేళ్ల అభివృద్ధి--సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేరవేసేలా కూటమి శ్రేణులు విస్తృతంగా ఇంటింటికి ప్రచారం కొనసాగిస్తున్నామని నాయకులు తెలిపారు.

# పిల్లలకు పుట్టినరోజు నాడు బొమ్మలకు బదులు పుస్తకాలు ఇవ్వాలి

జనసేన నాయకుడు దాసరి శ్రీనివాస్



**పెంటపాడు ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** పిల్లలు పుస్తకాలకు దూరమై ఫోన్లకు దగ్గరవుతున్న తరుణంలో వారి పుట్టినరోజు నాడు బొమ్మలకు బదులుగా పుస్తకాలను బహుమతిగా ఇవ్వాలని పెంటపాడు జనసేన నాయకుడు దాసరి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాల విద్యార్థుల మేధో శక్తిని పెంచేందుకు అవసరమయ్యే పాఠశాల గ్రంథాలయంలో పుస్తకాలను కొనుగోలు చేసేందుకు దాత దాసరి శ్రీనివాస్ రూ. 5 వేలను ఎంఈఓ-1 ఎం.శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ కళింగ లక్ష్మణరావుతో కలిసి ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజకు శనివారం అందజేశారు.దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ పి-ఫోర్ లో భాగంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తనకు స్ఫూర్తి అన్నారు. పుస్తకం కొనుగోలు చేయలేని పేద విద్యార్థులకు గ్రంథాలయాలు ఉచితంగా జ్ఞానాన్ని అందిస్తాయన్నారు.పుస్తకం చదవడం వల్ల భాష,ఆలోచన, ఊహాశక్తి పెరుగుతుందన్నారు. ఫోన్ చూస్తే కళ్ళు,మెదడు అలసిపోతాయని,అదే పుస్తకం చదివితే మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు.ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నదే తన అభిలాష అని పేర్కొన్నారు.మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకోవాలంటే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవాల్సిందేనన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# చల్లబడిన ఏజెన్సీ ప్రాంతం..

గిరిజన రైతులకు లభించిన ఉపశమనం.!

**అనంతగిరి,ఆగస్టు 22 ( మీ వార్త )** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో శనివారం కురిసిన తేలికపాటి వర్షాలు స్థానికులకు పెద్ద ఉపశమనాన్ని ఇచ్చాయి.గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ఏజెన్సీ ప్రాంతం ఈ వర్షంతో ఒక్కసారిగా చల్లబడింది.ఇటీవలి కాలంలో 'ఎల్ నినో' ప్రభావం వల్ల పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యాయి.దీనివల్ల దేశవ్యాప్తంగా వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర మార్పులు సంభవించి,నైరుతి రుతుపవనాలు బలహీనపడ్డాయి.సక్రమంగా వర్షాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న గిరిజన వ్యవసాయ రైతులకు తాజా వర్షం కాస్త ఊరటనిచ్చింది.తక్కువ కాలంలో పండే అపరాల (పప్పుధాన్యాల) పంటలపై రైతులు ఇప్పుడు ఆశభావం వ్యక్తం చేస్తున్నారు.

**రానున్న రోజుల్లో వర్షాలు కురిస్తేనే వరి నాట్లు**

ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం,శ్రీకాకుళం, అల్లూరి,పార్వతీపురం మన్యం జిల్లాల్లో రానున్న రెండు,మూడు రోజుల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిస్తే..ఆగస్టు నెల ఆఖరి నాటికి వరి నాట్లు పూర్తయ్యే అవకాశం ఉందని రైతులు ఆశాభావంతో ఉన్నారు.ప్రతి ఏటా ప్రధాన పంటలతో పాటు అంతర పంటలు వేసుకోవడం ఇక్కడ ఆనవాయితీ.అయితే,ఈసారి సరైన వర్షాలు కురవకపోతే రానున్న రోజుల్లో పెసర, శనగ,మినుములు,కందులు,రాజ్మా,వలిసెలు, చిక్కుడు వంటి కూరగాయల పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది.వ్యవసాయం కుంటుపడితే గిరిజన రైతులు ఆర్థికంగా నష్టపోయి,ఏజెన్సీ ప్రాంతంలో జనజీవనం దెబ్బతినే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాబోయే రోజుల్లో విస్తారంగా వర్షాలు కురవాలని గిరిజనులు కోరుకుంటున్నారు.





# అమలాపురం బాలయోగి ఘాట్ లో ఘనంగా మోడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు



**అమలాపురం, మీ వార్త ప్రతినిధి, ఆగస్టు, 22** అమలాపురం బాలయోగి ఘాట్‌లో మోడీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు శనివారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. నల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి, డీఆర్వో సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్, జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ గంటి హరీష్ మాధుర్, జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి రిబ్బన్ కట్ చేసి, అనంతరం టాస్ వేసి క్రికెట్ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి శుభాకాంక్షలు తెలిపారు. పోటీలకు హాజరైన క్రీడాభిమానులు, యువత ఉత్సాహంగా క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలపై కూడా యువత ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

మోడీ ప్రీమియర్ లీగ్ ద్వారా స్థానికంగా ఉన్న యువ క్రికెటర్లకు తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశం లభిస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారికి సరైన వేదిక కల్పించడం అభినందనీయమన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య, సామాజిక సేవ వంటి సానుకూల కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

నల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ.. అమలాపురం ప్రాంతంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మోడీ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహించి స్థానిక క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. పోటీల్లో పాల్గొంటున్న ప్రతి జట్టు క్రీడాస్ఫూర్తితో ఆడి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్ లో 32 టీమ్ లు, 7 రోజులపాటు సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, నల్లా చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, క్రీడా నిర్వాహకులు, వివిధ జట్ల క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రీమియర్ లీగ్ ప్రారంభంతో బాలయోగి ఘాట్ క్రికెట్ మైదానం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుమర్తి బేబీ రాణి, కర్రి చిట్టిబాబు, ఛాంబర్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, జనసేన పార్టీ నాయకులు పిండి రాజా, నల్లా సంజయ్, నల్లా అజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరమెల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు చిక్కాల గణేష్, పెచ్చెట్టి విజయలక్ష్మి, బీజేపీ సీనియర్ నాయకులు పాలూరి సత్యానందం, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అరిగెల నాని, జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిలకమర్రి కస్తూరి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి జయలక్ష్మి, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మెహబూబా, బీజేపీ సీనియర్ నాయకులు యనమదల రాజ్యలక్ష్మి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పునుగుపాటి శ్రీనివాస్, డీవీఎస్ రాజు, పావులూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రగతి-ప్రజలకు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యం :ఎమ్మెల్యే బొలిశెట్టి

**పెంటపాడు ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** పల్లెల్లో ప్రగతి సాధించడంతోపాటు,ప్రజల ఉన్నత జీవన ప్రమాణాలను కోసం మెరుగుపరిచేందుకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం,మౌంజీపాడు గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. పీ4 కార్యక్రమంలో, దాతల సహకారంతో రూ.5 లక్షలతో అభివృద్ధి చేసిన స్వర్ణ గ్రామ కార్యాలయం,అంగన్‌వాడీ పాఠశాలను ప్రారంభించారు. జల జీవన్ మిషన్‌లో రూ.64 లక్షల వ్యయంతో నిర్మించిన ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్,పైప్‌లైన్‌లను ప్రజలకు అంకితం చేశారు. రూ.10 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మైక్రో ఫిల్టర్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం పార్టీలకు,కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని కోరారు. గ్రామంలోని యువత, పెద్దలు కొందరు రాజకీయ నాయకుల మాయమాటలను,దుష్ప్రచారాన్ని నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామస్థులు పరస్పరం సహకరించుకునే మంచి సంస్కృతిని పరిరక్షించుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న గ్రామ పెద్దలు,దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెయింటింగ్ కూలీ పనులు చేసుకునే వారు తమకు వచ్చిన కూలి నుంచి రూ.1,000లను సైతం గ్రామాభివృద్ధికి విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. మౌంజీపాడు గ్రామం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఇప్పటివరకు రూ.2.07 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. మరో రూ.40 లక్షల విలువైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మరిన్ని అభివృద్ధి పనులకు చేసేందుకు రూ. 14.16 కోట్లు మంజూరయ్యిందన్నారు. అవి టెండర్ దశలో ఉన్నాయని చెప్పారు.గ్రామంలోని అన్ని రోడ్ల అభివృద్ధితో పాటు పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు తాను బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేశారు.

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాలకు అనుసంధానం రోడ్లపై దృష్టి పెట్టారని,మంత్రి నారా లోకేష్ ఉన్నత విద్యా ప్రమాణాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు.పోలవరం ప్రాజెక్టు త్వరలో పూర్తవుతుందన్నారు.వైసీపీ అవినీతి,అసమర్థత పాలనతో రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బందుల్లోకి నెట్టడంతో పాటు, పరిపాలనా వ్యవస్థను దెబ్బతీసిందని ఆరోపించారు. మద్యం, ఇసుక, గ్రావెల్ లో దోపిడీ జరిగిందని విమర్శించారు. రాజకీయ నిరుద్యోగులు పనిలేక



విమర్శలు చేస్తున్నారన్నారు. కొందరు అమాయకత్వంతో ఇంకా వైసీపీ జెండాలు మోస్తున్నారని, వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి,ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి కృష్ణ ప్రసాద్,ఎంపీడీఓ ముప్పిడి వెంకటేష్,పాతూరి రాంప్రసాద్ చౌదరి,మైలవరపు పెదబాబు, గ్రామ ప్రత్యేక అధికారి చీర్ల రవికుమార్,తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి

**మామిడికుదురు, ఆగస్టు 22(మీ వార్త విలేఖరి ఐ రవి).** అప్పనపల్లి గ్రామంలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ద్వారా ప్రజలకు స్వచ్ఛత, పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి అవగాహన కల్పించారు.




స్వచ్ఛత మన బాధ్యత -- పరిశుభ్రత మన కర్తవ్యం -- అభివృద్ధి మన లక్ష్యం" అనే స్ఫూర్తితో ప్రతి గ్రామాన్ని స్వచ్ఛంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాలం శ్రీనివాసరాజా, బోనం నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమల లక్ష్మి, మొల్లేటి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బల్ల సతీష్, కంకిపాటి నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు మంద గాంధీ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ముల కొండలరావు, విళ్ల సుబ్బారావు, కొమ్ముల జంగమయ్య,చుట్టుగుల కిషోర్ , స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు,కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు , విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బూర్గువాయి గ్రామ శివారులో 350 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**కుక్కునూరు ఆగస్టు 22(మి వార్తా ప్రతినిధి)** కుక్కునూరుమండలం బూర్గువాయి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో వాగులో అక్రమంగా నిల్వ ఉంచిన డ్రమ్ములను కుక్కునూరు పోలీసులు గుర్తించారు. డ్రమ్ముల్లో ఉన్న సుమారు 350 లీటర్ల బెల్లం ఊటను పోలీసులు ధ్వంసం చేశారు. ఈ బెల్లం ఊట ఎవరికి సంబంధించినదో గుర్తించేందుకు పోలీసులు విచారణ చేపట్టారు. అక్రమంగా బెల్లం ఊట తయారు చేసి, మద్యం తయారీకి వినియోగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దాడిలో కుక్కునూరు ౨× మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కృత్తివెన్నులో వాడ వాడలా చిరంజీవి పుట్టినరోజు వేడుకలు



**కృత్తివెన్ను ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** ఎండపల్లి గ్రామపంచాయతీ గాంధీనగరం గ్రామంలో మెగాస్టార్, పద్మభూషణ్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల సమక్షంలో శనివారం సాయంత్రం వైభవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య మరియు గ్రామస్తుల సమక్షంలో కేకులు కట్ చేసి స్వీట్లు, మిఠాయిలు పంచుకున్నారు. సినీ నటుడు గానే కాకుండా రాజకీయ రంగంలో సైతం తనదైన ముద్ర వేసిన చిరంజీవి ఘనత గురించి, ప్రజలకు ఆయన చేసిన సేవా కార్యక్రమాల గురించి ఈ సందర్భంగా వివరించారు.పిన్నెంటి ముత్యాల రావు,దాసరి శ్రీను,బత్తుల పూర్ణ,కొప్రర్తి శ్రీరామమూర్తి,పిన్నెంటిహరి,ప్రత్తి రాము, పిన్నెంటి గణేష్,పిన్నెంటి నాగ ప్రసాద్,జన్యావుల నాగబాబు,పిన్నెంటి బాబి పిన్నెంటి శ్రీను.ఈమన రాంబాబు మరియు చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నవ సమాజ నిర్మాతలు..

### వేమూరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ...



**మచిలీపట్నం ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** విద్యార్థుల నవ సమాజ నిర్మాతలని దేశ భవిష్యత్తు విద్యార్థుల భుజస్కందాలపైనే ఉందని మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. వేమూరి చారిటబుల్ ట్రస్ట్ తరఫున వేమూరి రమేష్ శనివారం స్థానిక గాంధీ విద్యాలయంలో విద్యార్థులందరికీ ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోటమర్రి బాబా ప్రసాదు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన గాంధీ విద్యాలయంలో వేమూరి సేవా ట్రస్ట్ కార్యక్రమం ప్రారంభం కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులందరూ దేశం పట్ల భక్తితో ఉండాలని అన్నారు. మరో అతిథి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు దిశా నిర్దేశం చేసుకొని చదువుపై దృష్టి కేంద్రీకరించాలని చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలని అన్నారు. పోక్సో చట్టం గురించి మోటార్ వాహనాల చట్టం గురించి విద్యార్థులకు లంకిశెట్టి తెలియపరిచారు. జీవితంలో ఎదగడానికి మంచి స్నేహితుడిని ఎంచుకోవాలని అన్నారు. వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గారి పిలుపుమేరకు ప్రతి విద్యార్థి కలలు కనాలని కలలను సహకారం చేసుకోవడానికి నిరంతర కృషి చేయాలని అన్నారు. గాంధీ విద్యాలయం పాలకమండలి నిర్వాహకులు చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమలాపురం రాంబాబు కుమారుడు ధర్మేంద్ర పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి





**ముమ్మిడివరం ఆగస్టు 22 మీవార్త ప్రతినిధి** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం చెయ్యేరు గున్నేపల్లిలో అమలాపురం రాంబాబు కుమారుడు సబ్బతి గిరీష్ ధర్మేంద్ర ప్రధాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ మాజీ అధ్యక్షుడు గొలకోటి దొరబాబు,ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్,అర్ధాని శ్రీనివాసరావు,టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బతి పణేశ్వరరావు,రైతు విభాగం అధ్యక్షులు యాళ్ల ఉదయ్,పొద్దాకు నారాయణరావు(బాలు)అడబాల సతీష్ కుమార్,మెండి కమల వాసంశెట్టి అమ్మాజి,బోగిశెట్టి శ్రీనివాసరావు,కుంచనపల్లి నారాయణ,సకిలే వెంకటేశ్వరరావు,పాము హేమ కుమారి,గొలకోటి తాతాజీ,గొలకోటి భాస్కర రామమూర్తి,నగబత్తుల పణి,కుంచే శ్రీను,కాశి లాజర్,సబ్బతి డేవిడ్ రాజు,గంటి బుజ్జి,సలాది కిషోర్,సోమన కృష్ణ,అయినాపురం నాగరాజు, కముజు శ్రీనివాసరావు,మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ కళాకారులు జూనియర్ నాగార్జున, జూనియర్ కృష్ణ,జూనియర్ పవన్ కళ్యాణ్,జూనియర్ హరికృష్ణ మరియు డాన్సర్ సిరి కళాకారులు వారి ఆటపాటలతో ప్రేక్షకులను అలరింపజేశారు. కళాకారులను అమలాపురం రాంబాబు దుశ్శాలువలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.

# కొయ్యాపెద్దబ్బాయిపైచేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

చలో తుని కార్యక్రమానికి ముందే సమస్యను పరిష్కరించుకోవాలి

రాజమహేంద్రవరం బీసీ సంఘ నేతలుఆగ్రహం

**రాజమహేంద్రవరం ఆగస్టు 22 ( మీ వార్త ప్రతినిధి)** బీసీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నాయకుడు కొయ్యా పెద్దబ్బాయిపై మాజీ మంత్రి దాడిశెట్టి రాజా చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఆయన కుటుంబానికి క్షమాపణ చెప్పాలనిరాజమహేంద్రవరం బీసీ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బీసీ వర్గాలను కించపరిచే విధంగా ఎవరైనా వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో ఆవేదన, అసంతృప్తికి దారితీస్తాయని వారు పేర్కొన్నారు. బీసీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అటువంటి వర్గాలకు చెందిన వ్యక్తిపై రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగతంగా, అనుచితంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ప్రజా జీవితంలో ఉన్ననాయకులు కూడా భాష, హద్దులు పాటించాలని సూచించారు. కొయ్య పెద్దబ్బాయిపై చేసిన వ్యాఖ్యల విషయంలో దాడిశెట్టి రాజా స్పందించి, తాను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బీసీ సంఘాల



ప్రతినిధులు డిమాండ్ చేశారు. దీనివల్ల నెలకొన్న వివాదానికి ముగింపు పలికే అవకాశం ఉంటుందని, వారి కుటుంబానికి క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో బీసీ వర్గాల్లో మరింత ఆవేదన వ్యక్తమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.బీసీలఆత్మగౌరవాన్ని దెబ్బతీయొద్దని బీసీ వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం ఎవరికీ తగదని నాయకులు స్పష్టం చేశారు. బీసీల హక్కులు, గౌరవం, సామాజిక న్యాయం కోసం ఎన్నో సంవత్సరాలుగాఉద్యమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ బీసీ సమాజాన్ని తొక్క తీస్తాం తోలు తీస్తాం అనే పదాలతో వ్యక్తిగత దూషణలకు, సామాజిక వర్గాలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరి కాదని దీనిపై చలో తుని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం నుండి సుమారు 50, 60 కార్లతో బీసీ నాయకులు కార్యకర్తలు బయలుదేరి దాడిశెట్టి రాజా ఇంటిని ముట్టడిస్తామని పేర్కొన్నారు. ఈ లోగా స్థానికంగా ఉన్న కొయ్య పెద్దబ్బాయికుటుంబంకులతో చర్చించి సామరస్య పూర్వకంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఒక వ్యక్తిపై చేసిన వ్యాఖ్యలు ఆ వ్యక్తికే పరిమితం కాకుండా, ఆయనకు చెందిన సామాజిక వర్గం మొత్తం ఆవేదన చెందే పరిస్థితి ఏర్పడితే అది మరింత తీవ్రమైన సమస్యగా మారుతుందని బీసీ సంఘాల నాయకులు పేర్కొన్నారు.సమస్యను మరింత పెద్దదిగా చేయకుండా, సంబంధిత వ్యక్తులు పరస్పరం చర్చించుకుని పరిష్కార మార్గం కనుగొనాలని కోరారు.బీసీ సంఘాలు చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రజల నుంచి మద్దతు పెరుగుతోందని, పరిస్థితి ఉద్రిక్తంగా మారకముందే దాడిశెట్టి రాజా స్పందించి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. బీసీ వర్గాలకు చెందిన వ్యక్తులపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయులు వెలుగు రామలింగం మృతికి సంతాపం

రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సంస్మరణ సభ

**రాజమహేంద్రవరం ఆగస్టు 22 ( మీ వార్త ప్రతినిధి )** సీనియర్ పాత్రికేయులు,అనుభవజ్ఞులైన జర్నలిస్టు వెలుగు రామలింగం మృతి పట్ల రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్లో పాత్రికేయులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతికి సంతాపంగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామలింగం చిత్రపటానికి పలువురు పాత్రికేయులుపూలమాలలు వేసినివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కొద్దిసేపు మౌనం పాటించారు.ఈసందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ.. వెలుగు రామలింగం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వారని, అక్కడనుండిరాజమహేంద్రవరం విచ్చేసి సుదీర్ఘకాలంగా పాత్రికేయ రంగంలో కొనసాగుతూ తనదైనముద్రవేసుకున్నారని గుర్తుచేశారు. వార్తల సేకరణ, ప్రజా సమస్యలను వెలుగులోకితీసుకురావడం, సమాజంలోని బలహీన వర్గాల గొంతుకగా నిలవడం వంటి అంశాల్లో ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపేవారని పేర్కొన్నారు. పాత్రికేయ వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి పనిచేసిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు.
వ్యక్తిగతంగాఎంతోఆప్యాయతవెలుగు రామలింగం వ్యక్తిగత జీవితాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు పాత్రికేయులు భావోద్వేగానికిగురయ్యారు. సహచర పాత్రికేయులతో ఆయనఎంతోఆప్యాయంగా, స్నేహపూర్వకంగా మెలిగేవారని తెలిపారు. వయసులో




చిన్నవారైనా, పెద్దవారైనా అందరినీ సమానంగా గౌరవించడం ఆయనలోని ప్రత్యేక లక్షణమని అన్నారు. వృత్తిపరమైన విషయాల్లో ఎంత నిబద్ధతతో ఉండేవారో, వ్యక్తిగత సంబంధాల్లో అంతే ఆత్మీయతను చూపేవారని గుర్తుచేశారు.ఎవరైనా కొత్తగా పాత్రికేయ రంగంలోకి వచ్చినప్పుడు వారికి అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూప్రోత్సహించేవారని పలువురు తెలిపారు. వార్తను ఎలా చూడాలి, ప్రజలకు ఉపయోగపడే అంశాలనుఎలావెలుగులోకి తీసుకురావాలి,వాస్తవాలను నిర్ధారించుకుని వార్తలను ఎలా రాయాలి వంటి విషయాల్లో ఆయన అనుభవం ఎంతో మందికి మార్గదర్శకంగానిలిచిందన్నారు.ప్రజా సమస్యలపై ప్రత్యేకదృష్టిపాత్రికేయుడిగా వెలుగు రామలింగం ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించేవారని పలువురు వక్తలు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని సమస్యలు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. అధికార యంత్రాంగం దృష్టికి వెళ్లని అనేక సమస్యలను తన వార్తల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి పరిష్కారానికి మార్గం చూపేవారని గుర్తుచేశారు.
పాత్రికేయ రంగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా తన వృత్తిపట్ల నిబద్ధతను మాత్రం వీడలేదని అన్నారు. నిజానిజాలను తెలుసుకుని వార్తలు అందించడమే తన బాధ్యతగా భావించేవారని పేర్కొన్నారు. ఆయనతో కలిసి పనిచేసిన రోజులను పలువురు పాత్రికేయులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.
స్ఫూర్తిగా నిలిచిన పాత్రికేయ ప్రస్థానం రామలింగం పాత్రికేయ ప్రస్థానం నేటి తరం జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమని వక్తలు అన్నారు. కాలానుగుణంగా పాత్రికేయ రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, జర్నలిస్టు ప్రాథమిక బాధ్యతలు మారవని ఆయన తన ప్రవర్తన ద్వారా చూపించారని తెలిపారు. ప్రజల పక్షాన నిలబడి, వాస్తవాలను నిర్భయంగా వెల్లడించడమే పాత్రికేయుడి ప్రధాన కర్తవ్యమని నమ్మి పనిచేశారని కొనియాడారు. రామలింగం నవ్వుతూ పలకరించే తీరు, సహచరులతో సరదాగా మాట్లాడే విధానం, అవసరమైన సమయంలో అండగా నిలిచే స్వభావాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోవడం కష్టంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.
పాత్రికేయ సమాజానికి తీరని లోటువెలుగు రామలింగం మృతి పాత్రికేయ సమాజానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్కు చెందిన పలువురు సీనియర్, జూనియర్ పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు పాల్గొని రామలింగం సేవలను స్మరించుకున్నారు.

# బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు

**మచిలీపట్నం ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** పట్టణం లోని పద్మ విభూషణ్, కేంద్ర మాజీ మంత్రి మెగాస్టార్ కొణిదెల చిరంజీవి 71 వ పుట్టినరోజు వేడుకలు వంగవీటి రాధా రంగా మిత్రమండలి ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జనసేన నాయకులు బుల్లెట్ ధర్మారావు ఆధ్వర్యంలో జనసేన నాయకులు చిరంజీవి అభిమానులు ఘనంగా నిర్వహించారు. స్థానిక రేవతి సెంటర్ నందు వంగవీటి మోహనరంగా విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమం లో రాధా రంగా మిత్రమండలి కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ ఐ సి రాంబాబు పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మనాభుని శేఖర్ పర్యవేక్షణ లో జరిగిన ఈ కార్యక్రమం లో ముందుగా వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం చిరంజీవి భారీ ఫ్లెక్సీ ముందు కేక్ కటింగ్ చేసి చిరంజీవి కి శుభాకాంక్షలు తెలియజేసారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో ఒక పెద్ద దిక్కుగా అందరికీ ఆదర్శంగా ఉంటూ ఎవరు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటూ కరోనాలో కూడా ఆక్సిజన్ సరఫరా చేసి, ఇప్పటికీ రవణం స్వామి నాయుడు గారి పర్యవేక్షణలో బ్లడ్ బ్యాంకు ద్వారా వేలాదిమందికి ప్రాణాలను కాపాడుతున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు . మెగా ఫ్యామిలీ అంటేనే దాన గుణాల్లో గొప్ప ఫ్యామిలీ అని పేరు తెచ్చుకున్న ఫ్యామిలీకి పెద్దగా చిరంజీవి నిండు నూరేళ్లు ఇలాగే 100 పుట్టిన రోజులు జరుపుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది సోడిశెట్టి బాలాజీ




రావు, సిద్దినేని సాయిబాబు, గడ్డం రాజు, మత్తి వెంకటేశ్వరరావు, వన్నెంరెడ్డి ప్రసాదు, సూరిశెట్టి హరికృష్ణ, నిడదవోలు శ్రీనివాసరావు, విన్నకోట సుబ్బారావు, బడుగు ఉమాదేవి, కొక్కు ప్రభావతి, వన్నెంరెడ్డి కుమారి, మోకా మల్లికా, జూపూడి శాంతకుమారి, అమ్ముల కళ్యాణి, ఏల్చూరి సుధారాణి, ముంగండ బాలకుమారి, టపెన్నేరు శివ పార్వతి, ఎడ్ల అప్పాయమ్మ, తలారి నాగమల్లేశ్వరరావు, కటకం ఆంజనేయులు, జరుగు వెంకట సుబ్బారావు, వెన్న నాగఫణి రాజ్, కొక్కు మహేష్, చలమలశెట్టి మల్లేశ్వరరావు, శ్రీరామమూర్తి, మోగంటి బాలాజీ, షేక్ బాజీ .రంగా, చిరంజీవి అభిమానులు కూటమి నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై హర్షం వ్యక్తం చేసిన జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు రాయి సుబ్బారావు..



**జీలుగుమిల్లి(.. మీ వార్త ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం క్యాబ్ నెట్ లో ఆమోదం తెలపడం హర్షణీయమని జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు పోలవరం నియోజకవర్గ యాదవ సంఘం సభ్యులు రాయి సుబ్బారావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. విద్యాశాఖమంత్రి నారా లోకేష్. ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమం రాజకీయ సాధికారతకు కట్టుబడి ఉందని ఆయన అన్నారు .. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. . .

## హైదరాబాద్ లో బైపాస్ సర్జరీ విజయవంతం

శ్రీ చౌడేశ్వరీ మాత దివ్య ఆశీస్సులు

దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు వూటుకూరి





**విజయవాడ ఆగస్టు 22(మీ వార్త ప్రతినిధి)** ఆప్తులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ కోశాధికారి, సేవాతత్పరులు శ్రీ కొండపల్లి పరమేశ్వరరావు ఇటీవల హైదరాబాద్ లో బైపాస్ సర్జరీ విజయవంతం గా చేయించుకుని, స్వగ్రామం ఏలూరు కు క్షేమంగా, ఆరోగ్యవంతం గా చేరినందుకు సంతోషిస్తూ, శ్రీ చౌడేశ్వరీ మాత దివ్య ఆశీస్సుల తో భవిష్యత్ లో ఎప్పటిలాగే దేవాంగ సంఘానికి, కులబాశీదవ్యులకు మీ సేవలను కొనసాగించాలని కోరుకుంటూ....
వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అధ్యక్షుడు
కార్టూనిస్ట్ మాడా రాము, మీడియా కో ఆర్డినేటర్. పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు..



**జీలుగుమిల్లి.( మీ వార్త ప్రతిని ధి )** బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం శాసనసభ్యులు శ్రీ చిర్రి బాలరాజు కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, చిరంజీవి తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకోవడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆయన మరెన్నో సంవత్సరాలు సంపూర్ణ ఆరోగ్యంతో, ఆనందంగా జీవిస్తూ ప్రజలకు మరింత స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో గొలిశెట్టి వాసు,చిరంజీవి,చినబాబు అభిమానులు పాల్గొన్నారు..

## మానేపల్లి లో జెడ్పీ హైస్కూల్ లో స్వచ్ఛంద్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం పాల్గొన్న- మాజీ ఎమ్మెల్సీ



**పి.గన్నవరం ఆగస్టు 22(మీ వార్త విలేఖరి ఐ రవి).**
మండలంలోని మానేపల్లి జెడ్పీ హైస్కూల్లో స్వచ్ఛంద్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు అంగర రామ్మోహన్, కో కన్వీనర్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ మోకా ఆనంద సాగర్, రాష్ట్ర కార్యదర్శి మద్దుల రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు స్వర్ణ ఆంధ్ర నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. స్వచ్ఛంద స్వర్ణ ఆంధ్ర లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి పెచ్చెట్టి పెద్ద, మానేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లమెల్లి రామ్మోహన్ నాయకులు గుత్తుల రామకృష్ణ గో గీ వేణు దార్ మోక వసంతరావునిమ్మకాయల శేషు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాయకరావుపేటలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు,,

**పాయకరావుపేట, మీ వార్తా ప్రతినిధి,,ఆగస్టు 22 :** కేంద్ర మాజీ మంత్రి, ప్రముఖ సినీ నటుడు, మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే వేడుకలు శనివారం పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట




నియోజకవర్గ ఇంచార్జి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అభిమానులు పట్టణంలోని శ్రీ లక్ష్మి థియేటర్ ఆవరణలో బర్త్ డే కేకులు కట్ చేసి తమ అభిమాన కథానాయకుడు చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. “జై చిరంజీవా” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి నటించిన బ్లాక్ బస్టర్ మూవీ “శంకర్ దాదా ఎంబిబిఎస్” సినిమాను అభిమానుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ సినిమా చూస్తూ అభిమానులు కేరింతలు కొట్టారు.”చిరంజీవి జిందాబాద్” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి అభిమాన సంఘం నాయకులు గెడ్డం చైతన్య, రాజా రమేష్, ఐఎన్ మూర్తి, చిరుకూరి పేర్రాజు, ఇంజరపు సూరిబాబు, ముక్కుడుపల్లి నాగరాజు, దొమ్మేటి చరణ్, బిఎస్ నారాయణ, నాగేశ్వరరావు, చందు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జనసేన పార్టీ నాయకులు, అభిమానులు చిరంజీవి పట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి తమ అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పాలు, రస్కులు ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గెడ్డం చైతన్య, పార్టీ పాయకరావుపేట మండల అధ్యక్షులు యగదాసు నానాజీ, టౌన్ ప్రెసిడెంట్ ఆచంట దొర, జనసేన పార్టీ సీనియర్ నాయకులు సైపిరెడ్డి జగ్గన్నదొర, శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం డైరెక్టర్లు అనుముకొండ శ్రీదేవి, నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండల కార్యదర్శి శివలంక నాగమల్లి, పార్టీ మంగవరం గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా దొర, అరట్లకోట గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మల గణేష్, పెదరాంబద్రపురం గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, సత్యవరం గ్రామ శాఖ అధ్యక్షులు గోళ్ల సన్యాసిరావు, పెంటకోట గ్రామ శాఖ అధ్యక్షులు శివకృష్ణ, గోపాలపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు నక్కా సాంబయ్య, మాసాహెబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు వెలుగుల స్వామి, సీనియర్ నాయకులు సాధు శ్రీను, పార్టీ వీర మహిళ గీసాల పద్మ, పాయకరావుపేట ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సుభాష్, వైద్య సిబ్బంది, పెద్ద సంఖ్యలో చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి పరామర్శ -- అండగా ఉంటామని భరోసా ఇచ్చిన -ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ





**మామిడికుదురు ఆగస్టు 22( మీ వార్త** విలేఖరి ఐ రవి).
పాశర్లపూడి గ్రామం బొమ్మిడిపాలెంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా నిన్న ఒక ఇల్లు అగ్నికి ఆహుతైంది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు ఈరోజు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకునేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించడంతో పాటు కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందించారు. కష్టకాలంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అండగా ఉంటారని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాలం శ్రీనివాసరాజా, బోనం నాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమల లక్ష్మి,మొల్లేటి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు బల్ల సతీష్, సొసైటీ అధ్యక్షులు మంద గాంధీ,మార్కెట్ మాజీ అధ్యక్షుడు కొమ్ముల కొండలరావు, మాజీ సర్పంచ్ అడబాల తాతకాపు,మాజీ ఉపసర్పంచ్ తుండూరి బుజ్జి, చుట్టుగుల్ల కిషోర్, ఎంపీటీసీ కొమ్ముల జంగమయ్య, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, నేటి సంఘం అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,కూటమి నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఆకుమర్తి బేబీరాణి ఎన్నిక

## అయినవిల్లి వినాయకుడిని దర్శించుకుని బాధ్యతలు స్వీకరణ

**అమలాపురం మీ వార్త** ప్రతినిధి, ఆగస్టు, 22బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా నూతనంగా ఎన్నికైన అయినవిల్లి మండలానికి చెందిన ఆకుమర్తి బేబీరాణిని శనివారం బీజేపీ నాయకులు ఘనంగా సత్కరించారు.



అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన బేబీరాణికి బీజేపీ అయినవిల్లి మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, మహిళా మోర్చా నేతలు శాలువాలు కప్పి ఘనంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా యనమదల వెంకటరమణ మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న ఆకుమర్తి బేబీరాణికి రాష్ట్ర కార్యవర్గంలో స్థానం దక్కడం అయినవిల్లి మండల బీజేపీ శ్రేణులకు ఎంతో గర్వకారణమన్నారు. ఆమె ఎన్నికతో మండలానికి, ముఖ్యంగా మహిళా కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం లభించిందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, మహిళల సమస్యల పరిష్కారానికి ఆమె మరింత చురుగ్గా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి బేబీరాణి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఆమెకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా సీనియర్ నాయకురాలు యనమదల రాజ్యలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ కుడుపూడి సత్యవేణి, విఘ్నేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు అల్లవరపు సంతోషి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కుసుమ సునీత, జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుపూడి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సరెళ్ళ దాసు, మండల ఉపాధ్యక్షులు అల్లవరపు రవిశర్మ, గోకవరపు రాజా, ముసిని సత్యనారాయణ, సూర్యనారాయణ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆకుమర్తి బేబీరాణికి శుభాకాంక్షలు తెలిపారు

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తేనే స్వచ్ఛ ఆంధ్ర కల సాకారం

ఎంపీడీవో వి. చంద్రశేఖరం



**తాడేపల్లిగూడెం ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కల సాకారం కావాలంటే ప్రతి ఒక్కరూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో వి. చంద్రశేఖరం పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లిలో మూడో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని స్థానికులకు వివరించారు.అనంతరం సచివాలయ సిబ్బందితో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘునాథరాజు,కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## ఏపీ నిట్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియామకం

**తాడేపల్లిగూడెం ఆగస్టు 22 (మీ వార్త ప్రతినిధి)** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) డైరెక్టర్‌గా ఐఐటీ బాంబేలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ఆదేశాల మేరకు కేంద్ర విద్యాశాఖ ఉన్నత విద్యా విభాగం ఆగస్టు 19న నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రొఫెసర్ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐదేళ్ల వరకు పదవిలో కొనసాగనున్నారు. ప్రొఫెసర్ కృష్ణారావుకు రవాణా వ్యవస్థల ఇంజినీరింగ్, పట్టణ రవాణా ప్రణాళిక



రంగాల్లో నాలుగు దశాబ్దాలకు పైగా బోధన, పరిశోధన అనుభవం ఉంది. ఈయన కాకినాడలోని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (జేఎన్‌టీయూ) నుంచి 1984లో సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. 1986లో మద్రాస్‌లోని భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటి) నుంచి రవాణా ఇంజినీరింగ్‌లో మాస్టర్స్, పట్టణ రవాణా ప్రణాళికలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. 1996లో ఐఐటీ బాంబేలో చేరిన ఈయన సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ గా సేవలందిస్తున్నారు. వివిధ కీలక పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన ఈయన స్థిరమైన పట్టణాభివృద్ధి, రవాణా ప్రణాళిక, ప్రయాణ ప్రవర్తన నమూనాలు, ట్రాఫిక్ రూపకల్పన, విశ్లేషణ, రహదారి నిర్వహణ తదితర అంశాలపై పరిశోధనలు సాగించారు. ప్రొఫెసర్ కృష్ణారావు పరిశోధన, బోధన రంగాల్లో చేసిన విశేష కృషికిగాను ఐఐటీ బాంబే ఎక్సలెన్స్ ఇన్ టీచింగ్ అవార్డులను 2008, 2012, 2016లో అందుకున్నారు. ఇప్పటివరకు 20 మంది డాక్టరేట్ పరిశోధకులకు మార్గదర్శకత్వం వహించారు. 100 మందికి పైగా సాంకేతిక విద్యార్థుల పరిశోధనలకు దిశా నిర్దేశం చేశారు. ఈయనకు అంతర్జాతీయ స్థాయి పరిశోధనా పత్రికలు, సదస్సుల్లో అనేక పరిశోధనా ప్రచురణలు ఉన్నాయి. భారతదేశానికి అనువైన రహదారి సామర్థ్య ప్రమాణాల రూపకల్పనలో ఈయన కీలకంగా పనిచేశారు. ముంబై, నవీ ముంబై, పూణే మెట్రో రైలు వ్యవస్థల మాస్టర్ ప్లాన్ల తయారీలోనూ, ముంబై మహానగర ప్రాంతంలో ప్రతిపాదిత ప్రయాణికుల జల రవాణా వ్యవస్థల ప్రణాళికలోను ప్రొఫెసర్ కృష్ణారావు విశేష సేవలందించారు. ప్రొఫెసర్ కృష్ణారావు ఐఐటి బాంబేలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా, పట్టణ శాస్త్రం, ఇంజనీరింగ్ కేంద్రం అధిపతిగా, అసోసియేటెడ్ డీన్, డీన్, డిప్యూటీ డైరెక్టర్ తదితర ఉన్నత పరిపాలన బాధ్యతలు సైతం సమర్థవంతంగా నిర్వర్తించారు. రవాణా ఇంజినీరింగ్, మౌలిక వసతుల ప్రణాళిక రంగాల్లో విస్తృతమైన విద్యా, పరిశోధనా, పరిపాలనా అనుభవం ఉన్న ప్రొఫెసర్ కృష్ణారావు నియామకం ఏపీ నిట్ అభివృద్ధికి మరింత ఉపయోగపడనుంది. ప్రొఫెసర్ కృష్ణారావు త్వరలోనే ఏపీ నిట్ డైరెక్టర్ గా భాధ్యతలు చేపట్టనున్నారని అధికారులు వివరించారు.

## ఘనంగా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 4.వ వార్షికోత్సవం వేడుకలు




**సామర్లకోట ఆగస్టు 22న్యూస్ (మీ వార్త ప్రతినిధి)**
కాకినాడ జిల్లా సామర్లకోట బ్రౌన్ పేట, సుందర భవన్ బ్రాంచ్ కార్యాలయంలో సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ 4 వ మహోత్సవం ,యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొంగు సందీప్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయగోదావరి జిల్లాల వ్యాప్తంగా తరలివచ్చిన న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు, ప్రింట్ మీడియా వ్యవస్థాపకులు, రిపోర్టర్లతో కార్యాలయంలో సందడి వాతావరణం కొనసాగింది. ఈ సందర్భంగా యూనియన్ వ్యవస్థాపకులు కొంగు సందీప్ రాజు మాట్లాడుతూ జర్నలిస్ట్ వ్యవస్థలో విలేకరులందరూ సోదరా భావంగా ఉండాలని, ఒకరికొకరు సహకరించుకుంటూ సమైక్యంగా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. విలేకరులకు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ తరపున మా అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సమావేశం అనంతరం విలేకరులు, నాయకులు, స్నేహితులు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొంగు. సందీప్ రాజ్ ను దుస్సాలువ, పూలమాలలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూస్ ఛానల్ వ్యవస్థాపకులు, ప్రింటి మీడియా వ్యవస్థాపకులు, ఉమ్మడి గోదావరి జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, రిపోర్టర్లు, రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు రాయుడు మోజెస్ బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమణ, వైయస్సార్సీపి సామర్లకోట బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసు, ఆప్తులు, మిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొని సమైక్య వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ మహోత్సవ కార్యక్రమాన్ని జయప్రదంగా జరిగించారు.

## పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న -ఎంపి హరీష్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**మామిడికుదురు,అమలాపురం ఆగస్టు 22(మీ వార్త విలేఖరి ఐ రవి).**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం అప్పన్నపల్లి గ్రామంలో, అలాగే అమలాపురం గడియార స్తంభం వద్ద పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి గారి 71వ జన్మదిన



వేడుకల్లో శాసనసభ్యులు శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ గారు మాట్లాడుతూ... పద్మభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి గారు సినీ రంగంలో తనదైన ముద్ర వేయడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. చిరంజీవి గారి సేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచిన చిరంజీవి గారికి 71వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. చిరంజీవి గారి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని, అభిమానులు ఇదే స్ఫూర్తితో సమాజ సేవలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మెగా అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## జ్ఞాన జ్యోతి పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ



**రౌతులపూడి ఆగస్టు 22:( మీ వార్త న్యూస్ ప్రతినిధి)** జ్ఞాన జ్యోతి పై రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని రౌతులపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ శిక్షణ నిర్వహించారు . కార్యక్రమంలో అంగనవాడి విద్యలో సమ్మేళత విద్యను కార్యకర్తలు నిర్వహించేందుకు శిక్షణ ఇచ్చారు. పిల్లల మానసిక పరిస్థితులను పరిరక్షణలోకి తీసుకోవడంతో పాటు పిల్లల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల్ని గుర్తించి వారికిఏ విధంగా అంగన్వాడీ బోధనలో సమ్మేళతం చేసి బోధన సాగించాలి అనే అంశంపై ప్రధానంగా శిక్షణ ఇచ్చారు. మరియు వైకల్యాలు ఎన్ని రకాలుగా ఉంటాయి ఏ వైకల్యం గల పిల్లలకి ఏ విధంగా బోధన జరిగించాలి అనేది కార్యకర్తలు అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రత్యేక అవసరాలు పిల్లల్లో ఉండే లక్షణాలు,వారిలోఉండే నైపుణ్యాలు వారికి విద్యను అందించడంలో ఎదురయ్యే ఛాలెంజ్లను అధిగమించి కార్యకర్తలు ఏ విధంగా సమర్థవంతంగా నిర్వహించాలి అనే అంశంపై అవగాహన అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. సోమవారం మరియు మంగళవారం కూడా ఈ శిక్షణ నిర్వహిస్తామని ఐసిడిఎస్ అధికారి నాగమణి తెలిపారు

## గూడూరు గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి కరపత్రాలు పంపిణీ

**గూడూరు ఆగస్టు 22(మీ వార్త ప్రతినిధి)** గూడూరు కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు అయినా సంవత్సరాల సందర్భంగా రెండేళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమశీ కార్యక్రమంలో భాగంగా గూడూరు గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి



కరపత్రాలు పంపిణీ చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు,, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండేళ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం ఆర్టీసీలో కల్పించడం, మరియు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పెన్షన్లు రెట్టింపు ఇలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశం పెడతాం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి యారా ప్రసాద్, గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బేతాళ స్వామి, యూనిట్ ఇంచార్జ్ గొరిపర్తి రాజబాబు, శిలం పవన్ కళ్యాణ్, బత్తిన సాయి,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలి

మండల విద్యాశాఖ అధికారి ఎం. శ్రీనివాస్



పెంటపాడు, ఆగస్టు 22: ఆరేళ్ల లోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు వారిని జ్ఞానవంతులుగా తీర్చవచ్చును ఎంఈఓ-1 ఎం.శ్రీనివాస్ అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి రెండో విడత శిక్షణ కార్యక్రమం శనివారం ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో నిర్వహించారు. ఎంఈఓ-1 శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పెంటపాడు జిపిబి పాఠశాలలో ఆగస్టు 23, 24, 25 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రాథమిక స్థాయి విద్యార్థులలో చదవడం, రాయడం,వంటి మౌలిక అంశాలలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అంగన్వాడీ కార్యకర్తలకు నూతన బోధనా పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసుగల చిన్నారుల్లో అభ్యసన నైపుణ్యాన్ని పెంపొందించాలని అంగన్వాడీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

Edited Printed Published & Owned by U. SHEKHAR. And Printed at Mani Raghava Printers, #A-20, Vambay Colony, Hyderabad, Rajendranagar, Rangareddy, Telangana.
Published at Manikanta Publications, H.No. 3-67/3/66, Netaji Nagar, Nallagandla, Serilingampally, Rangareddy (Dist), Telangana, EDITOR U.SHEKHAR, RNI. NO. TEL/2018/77112